# విశాల భారతి

తెలుగు దినపత్రిక

04-12-2025

www.vishalabharati.com
epaper.vishalabharati.com

గురువారం, హైదరాబాద్

సంపుటి:3 సంచిక: 334


## సీఎం రేవంత్ క్షమాపణలు చెప్పాలి



- కిషన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు
- రాష్ట్రం ఇప్పుడు అప్పుల రాష్ట్రంగా మారిందని అన్నారు
- బీఆర్ఎస్ అప్పుల బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం
- ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడానికి అవస్థలు
- సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మాలని చూశారు
- హైదరాబాద్‌లో భారీ భూ దందాకు సీఎం తెరలేపారు

03



# ప్రగతికి శ్రీకారం

### సిద్దిపేట హుస్నాబాద్‌లో ప్రజా పాలన విజయోత్సవ సభ

- అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం రేవంత్ అన్నారు
- దుర్మార్గమైన పాలనను అంతమొందించాలని పిలుపు
- రూ.26,268 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు
- త్వరలో మరో 40,000 ఉద్యోగాల భర్తీ చేస్తామని వెల్లడించారు
- తెలంగాణ రాష్ట్ర సాధనలో కరీంనగర్ ప్రజలు కీలక పాత్ర
- డిసెంబర్ 3 తెలంగాణ కోసం శ్రీకాంతాచారి అమరుడైన రోజు
- సమ్మిట్‌కు మోదీని, రాహుల్ గాంధీలను ఆహ్వానించామని తెలిపారు
- గత పాలకులు ప్రచారం కోసమే హుస్నాబాద్‌ను ఉపయోగించుకున్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రైతులు, సామాన్యప్రజలు, యువత, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు ఓటును ఆయుధంగా మార్చుకొని దుర్మార్గమైన పాలనను అంతమొందించి, ప్రజాపాలనను తీసుకొచ్చిన రోజు డిసెంబర్ 3 అని ఆయన ప్రస్తావించారు. నేటికి ప్రజా ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన విజయోత్సవ సభ'లో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు, హుస్నాబాద్ నియోజకవర్గంలో రూ.26,268 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. హుస్నాబాద్ ప్రాంతానికి ఒక ప్రత్యేకత ఉందని, సర్దార్ సర్వాయి పాపన్న నేతృత్వంలో బహుజన రాజ్యానికి

మిగతా 3లో..




## గ్లోబల్ సమ్మిట్‌కు రండి

- ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్
- సమ్మిట్‌కు ప్రధాని మోదీని సీఎం రేవంత్ ఆహ్వానించారు
- ఆహ్వాన పత్రికను సీఎం రేవంత్ ప్రధానికి అందించారు
- భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుంద వివరించారు
- కేంద్రం తగిన సహకారాలు అందించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు
- మొత్తం 162.5 కిలోమీటర్ల పొడవునా విస్తరించే ప్రతిపాదనలు
- రూ.43,848 వేల కోట్ల అంచనా వ్యయంతో వెంచర్

02

## భారత్‌కు పుతిన్

- పుతిన్ భారత్ టూర్‌ని ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తోంది
- రెండ్రోజుల పర్యటన కోసం భారతదేశానికి వస్తున్నారు
- శిఖరాగ్ర సదస్సులో వాణిజ్యం , రక్షణపై కీలక చర్చలు
- భారత్ మధ్య కొన్ని కీలక ఒప్పందాలు కుదిరే అవకాశం
- ఇరు దేశాలపై సమావేశం పై దిమిత్రి పెస్కోవ్ కీలక ప్రకటన
- ఒత్తిడి లేని వ్యాపార విధానాన్ని అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు



**విశాలభారతి, నేషనల్:**

పుతిన్ భారత్ టూర్‌ని ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తోంది. రెండ్రోజుల పర్యటన కోసం భారతదేశానికి వస్తున్నారు రష్యా అధ్యక్షుడు. 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో వాణిజ్యం, రక్షణ తదితర అంశాలపై రెండు దేశాల అగ్రనేతలు చర్చించనున్నారు. రష్యాభారత్ మధ్య కొన్ని కీలక ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌పై అమెరికా సుంకాలు విధించిన నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకుంది.

మిగతా 2లో..



## కోకాపేటలో కోట్ల వర్షం

- నియోపొలిస్ భూములకు ముగిసిన మూడో విడత వేలం
- ప్లాట్ నెంబర్ 19లో ఎకరా రూ.131 కోట్లు, నెంబర్ 20లో రూ.118 కోట్లు
- మూడు విడతల్లో సమకూరిన రూ.3,708 కోట్ల ఆదాయం
- హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఎక్కసారిగా పెరిగింది
- మొదటి విడత వేలంలో భూములు అత్యధిక ధర పలికాయి
- మొత్తం 44 ఎకరాల భూమిని నాలుగు విడతల్లో వేలం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో భూముల ధరలు అనూహ్యంగా పెరగడానికి కోకాపేట వేలాలే పరోక్షంగా కారణంగా నిలిచాయని చెప్పుకోచవ్చు. ఇక్కడి భూములకు వచ్చిన రికార్డు ధరలు నగరం చుట్టూ ఉన్న స్థిరాస్తి విలువకు ఒక బెంచ్‌మార్క్‌ను సెట్ చేశాయి. అయితే.. నేడు ముగిసిన కోకాపేట నియోపొలిస్ భూముల మూడో విడత వేలంలో ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టడం గమనార్హం. ఇది రియల్ ఎస్టేట్‌లో కొత్త ధోరణికి సంకేతం కావచ్చు. కోకాపేట భూముల వేలం మూడు విడతలుగా జరిగింది. ప్రతి విడతలోనూ ధరలు పెరగడం లేదా స్థిరంగా ఉండటం ఆసక్తికరంగా మారింది. మొదటి విడత వేలంలో కోకాపేట భూములు అత్యధిక ధర పలికాయి. నవంబర్ 25న జరిగిన మొదటి విడత వేలంలో ఎకరానికి రూ. 137.25 కోట్లు పలికిన సంగతి తెలిసిందే. తర్వాత జరిగిన రెండో వేలంతో ఈ రికార్డు బద్దలు కొట్టి.. ఏకంగా రూ.151 కోట్లకు పైగా ఎకరం ధర పలికింది. తాజాగా జరిగిన మూడో విడత ఈవేలంలో (ప్లాట్ నెం. 19, 20లోని 8.04 ఎకరాలు) ధరలు తొలి రెండు విడతలతో పోలిస్తే కాస్త తగ్గాయి. ఈ విడతలో ప్లాట్ నెం. 19లో ఎకరం

మిగతా 2లో..

## ఎన్నికల తర్వాత భూధార్ కార్డులు



- మరింత పారదర్శకంగా భూరికార్డుల నిర్వహణ
- మంత్రి పొంగులేటి వివరాలను వెల్లడించారు
- ఎన్నికలు పూర్తయిన వెంటనే భూధార్ కార్డులు
- భూభారతి విధానంలో కఠినమైన నిబంధనలు
- భూవివాదాలు న్యాయస్థానాలకు వెళ్లకుండా పరిష్కారం
- గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌లో సీక్రెట్ లాకర్లను దాచింది
- ఇప్పటివరకు 9 లక్షల వరకు ఫిర్యాదులు

03

## దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు

- ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్ కౌంటర్ కలకల రేపింది
- మావోయిస్టులు, భద్రతాబలగాల మధ్య ఎదురుకాల్పులు
- ఘటనాస్థలిలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు
- మావోయిస్టుల కాల్పుల్లో ముగ్గురు జవాన్లు మృతి
- 12 మంది మావోయిస్టులు మృతి చెందారు
- బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ వివరాలు వెల్లడించారు
- డీఆర్‌జీ బృందాలు కూంబింగ్ ఆపరేషన్స్


02



## 'రాహుల్ విఫలం'

- చెన్నైలోని ఇగ్నిషన్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు
- ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మాట్లాడారు
- బీజేపీకి స్థానిక పార్టీలే ప్రత్యామ్నాయం అన్నారు
- కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ కోసం చాలా కష్టపడ్డారని తెలిపారు
- ప్రతిపక్షాల్లో ఐక్యత లేకపోవడం పెద్ద సమస్యగా మారిందన్నారు
- భవిష్యత్తులో థర్డ్ ఫ్రంట్ సాధ్యమనేనన్నారు
- రాహుల్‌గాంధీకి ఉన్న విజన్ ఏంటో తెలియడం లేదు

03





## 'జై తెలంగాణ.. జై ఆంధ్ర'

- పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై కవిత ఘాటుగా స్పందించారు
- ముందు నుంచే తెలంగాణకు వ్యతిరేకి అన్నారు
- ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయి
- తెలంగాణ పట్ల పవన్ కల్యాణ్ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదు
- తెలంగాణ ప్రజలు ఎప్పుడూ ఇతరులకు హాని చేయరు
- తెలంగాణను కోనసీమగా మార్చాలని అనుకున్నాం

03

# గ్లోబల్ సమ్మిట్‌కు రండి

- ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్
- సమ్మిట్‌కు ప్రధాని మోదీని సీఎం రేవంత్ ఆహ్వానించారు
- ఆహ్వాన పత్రికను సీఎం రేవంత్ ప్రధానికి అందించారు
- భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుంద వివరించారు
- కేంద్రం తగిన సహకారాలు అందించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు
- మొత్తం 162.5 కిలోమీటర్ల పొడవునా విస్తరించే ప్రతిపాదనలు
- రూ.43,848 వేల కోట్ల అంచనా వ్యయంతో వెంచర్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌కు రావాలంటూ ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు . ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపార్లమెంట్‌లో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను సీఎం ప్రధానికి అందించారు. కేంద్ర ప్రభుత్వం ఎంచుకున్న వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా .. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని సీఎం ప్రధానికి వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు చెప్పారు. నీతి అయోగ్ సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల నిపుణుల మేథో మథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్కరించనున్నట్లు సీఎం ప్రధానికి వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు తగిన అనుమతులు ఇవ్వాలని ప్రధానిని రేవంత్ రెడ్డి కోరారు. మొత్తం 162.5 కిలోమీటర్ల పొడవునా విస్తరించే ప్రతిపాదనలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అందజేసిందని, రూ.43,848 వేల కోట్ల అంచనా వ్యయమయ్యే ఈ ప్రాజెక్టును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా చేపట్టేందుకు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి కేబినేట్ ఆమోదంతో పాటు ఫైనాన్సియల్ అప్రూవల్ ఇవ్వాలని, దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు వెంట ప్రతిపాదనల్లో ఉన్న రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును వీలైనంత తొందరగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్ట్ వరకు 12 లేన్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ నుంచి బెంగుళూరు హై స్పీడ్ కారిడార్ ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం చేపట్టేలా కేంద్రం ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నిరంతరాయంగా రవాణా సదుపాయం ఉండేలా టైగర్ రిజర్వ్ మీదుగా మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు ఫోర్ లేన్ ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదనలను ఆమోదించాలని సీఎం ప్రధానికి వినతిపత్రం అందించారు.

వరల్డ్ ఫేమస్ స్పోర్ట్స్ స్టార్ మెస్సీ హైదరాబాద్ రాబోతున్నారు. ఆయనతో కలిసి ఫుట్‌బాల్ అడబోతున్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. ఆ క్రీడా వేదికపై కూడా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రమోట్ చెయ్యబోతున్నారు. సో, గ్లోబల్ సమిట్ కోసం గ్లోబును చుట్టెయ్యాలన్నంత కమిట్‌మెంట్‌తో నడుస్తోంది రేవంత్ సర్కార్. అందుకే, దావోస్ బిజినెస్ ఫోరమ్‌కి ఏమాత్రం తీసిపోని రీతిలో వరల్డ్ క్లాస్ ఇంటర్నేషనల్ ఈవెంట్ రేంజ్‌లో ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 500 కంపెనీల నుంచి వెయ్యి మందికి పైగా గ్లోబల్ డెలిగేట్లు కొలువుదీరే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్.. ఇదొక్కటే ప్రస్తుతానికి రేవంత్ సర్కార్ ముందున్న మేజర్ టార్గెట్. ముచ్చర్లలోని భారత్ ఫ్యూచర్ సిటీలో మరో నాలుగైదు రోజుల్లో మొదలయ్యే గ్లోబల్ సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ అంటే భవిష్యత్ భారతానికి గర్వకారణం అనేది గ్లోబల్ సమిట్ మెయిన్ థీమ్.

కేంద్రం నుంచే కాదు, పొరుగు రాష్ట్రాల నుంచి కూడా గ్లోబల్ సమిట్‌కు సహకారం ఆశిస్తోంది తెలంగాణ సర్కార్. డిసెంబర్ 4వ తేదీన మంత్రులు స్వయంగా వెళ్లి, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్, గుజరాత్‌కి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంజాబ్‌హర్యానాకు దామోదర్ రాజనర్సింహ, కర్ణాటకతమిళనాడుకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తర ప్రదేశ్‌కు పొంగులేటి, రాజస్థాన్‌కు పొన్నం ప్రభాకర్, చత్తీస్‌గడ్‌కు కొండా సురేఖ, పశ్చిమ బెంగాల్‌కి సీతక్క, మధ్యప్రదేశ్‌కి తుమ్మల నాగేశ్వరరావు, అస్సామ్‌కి జూపల్లి కృష్ణారావు, బీహార్‌కి వివేక్ వెంకటస్వామి, ఒడిషాకి వాకిటి శ్రీహరి, హిమాచల్ ప్రదేశ్‌కి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, మహారాష్ట్రకు మొహమ్మద్ అజారుద్దీన్.. వెళ్లి ఆహ్వానపత్రాలు అందజేస్తారు. ఢిల్లీ ముఖ్యమంత్రికి, కేంద్ర మంత్రులకు, గవర్నర్లకు తెలంగాణ ఎంపీలు ఆహ్వానం అందిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలవడానికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెళతారు. ఇప్పటికే అనేక మంది పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం వెళ్లింది. కేంద్ర ప్రభుత్వ పెద్దల్ని పిలవడానికి స్వయానా ముఖ్యమంత్రి రేవంతే ఢిల్లీలో మకాం వేశారు. ఇలా, వీలైనంత ఎక్కువమంది పొలిటికల్ ఐకాన్స్‌ని, కార్పొరేట్ దిగ్గజాల్ని రప్పించి సమ్మిట్‌ని సూపర్‌సక్సెస్ చేయాలన్నది టీసర్కార్ ఆలోచన. 2034 నాటికి వన్ ట్రిలియన్, 2047 నాటికి త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యాన్ని సాధించడానికి ఈ విజన్ డాక్యుమెంట్‌ని రోడ్ మ్యాప్‌గా భావిస్తోంది రేవంత్ ప్రభుత్వం. ఫోర్త్‌సిటీలో గ్లోబల్ సమిట్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి శ్రీధర్‌బాబు, మూడు షిఫ్టుల్లో పనిచేసి వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దేశ, విదేశాలనుంచి వచ్చే ప్రతినిధులకు తెలంగాణ సంస్కృతిని, కళా, వారసత్వ సంపదను పరిచయం చేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 5వ తేదీ సీఎం రేవంత్‌రెడ్డి సమ్మిట్ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు.

# భారత్‌కు పుతిన్

- పుతిన్ భారత్ టూర్‌ని ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తోంది
- రెండ్రోజుల పర్యటన కోసం భారతదేశానికి వస్తున్నారు
- శిఖరాగ్ర సదస్సులో వాణిజ్యం, రక్షణపై కీలక చర్చలు
- భారత్ మధ్య కొన్ని కీలక ఒప్పందాలు కుదిరే అవకాశం
- ఇరు దేశాలపై సమావేశంపై దిమిత్రి పెస్కోవ్ కీలక ప్రకటన
- ఒత్తిడి లేని వ్యాపార విధానాన్ని అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు



( మొదటిపేజీ తరువాయి )


పుతిన్ పర్యటన. రష్యా చమురు కొంటున్నందుకు అమెరికా ఉక్రోషంతో ఊగిపోతున్న సమయంలో భారత్‌లో పర్యటించబోతున్నారు పుతిన్. రష్యా అధ్యక్షుడి పర్యటనలో రెండుదేశాల మధ్య కీలక చర్చలు జరగబోతున్నాయి. పుతిన్ పర్యటనకు ముందే భారత్‌తో సంబంధాలపై సానుకూల ప్రకటన చేశారు రష్యా అధ్యక్షుడి అధికార ప్రతినిధి. వాణిజ్య లోటు విషయంలో భారత ఆందోళనలు తమకు తెలుసంటూనే.. దాన్ని బ్యాలెన్స్ చేసేందుకు దిగుమతులను గణనీయంగా పెంచుకుంటామని దిమిత్రి పెస్కోవ్ కీలక ప్రకటన చేశారు. ద్వైపాక్షిక వాణిజ్యంపై ఇతర దేశాల ఒత్తిడి లేని వ్యాపార విధానాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్న పెస్కోవ్.. ఆ దిశగా చర్చలుంటాయని సంకేతాలిచ్చారు. అమెరికా ఆంక్షలు విధించినా.. భారత్‌కు చమురు సరఫరా తగ్గకుండా చూసేందుకు రష్యా ప్రయత్నిస్తోంది. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు పుతిన్ అధికార ప్రతినిధి. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు ఈ నెల 4, 5 తేదీల్లో రష్యా అధ్యక్షుడు భారత్‌లో పర్యటించనున్నారు. రెండు దేశాల 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో వాణిజ్యం, రక్షణ తదితర అంశాలపై చర్చించబోతున్నారు. రష్యాతో మొదట్నించీ భారత్‌కు మంచి సంబంధాలున్నాయి. ఎన్నో దశాబ్దాలుగా ఈ అనుబంధం కొనసాగుతోంది. ఏదైనా సమస్య వచ్చిన ప్రతీసారీ భారత్‌కి రష్యా అండగా నిలుస్తోంది.

భారత్ స్నేహ హస్తం చాస్తున్నా అమెరికా అధ్యక్షుడు బెట్టు చేస్తున్నారు. మిగిలిన దేశాలతో పాటు భారత్‌పైన కూడా సుంకాల మోత మోగించారు. అవకాశం దొరికినప్పుడల్లా పాకిస్తాన్‌ను దువ్వుతున్నారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపైనా ట్రంప్ అక్కసు వెళ్లగక్కారు. కానీ రష్యా మొదట్నించీ భారత్‌తో స్నేహపూర్వకంగా ఉంటోంది. భారత్ విషయంలో అమెరికా వ్యవహారశైలిని కూడా ఆ దేశం తప్పుపట్టింది. ఇలాంటి సమయంలో ఢిల్లీలో జరిగే 23వ ఇండియారష్యా వార్షిక సమ్మిట్‌తో రెండు దేశాల మధ్య బంధం మరింత బలపడబోతోంది. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యాపై అమెరికా అనేక ఆంక్షలు పెట్టింది. దీంతో చాలా దేశాలు రష్యాతో వాణిజ్యాన్ని తగ్గించేశాయి. ఇలాంటి సమయంలో భారత్ చమురు కొనుగోళ్లతో రష్యాకి మేలు జరుగుతోంది. వాణిజ్య పరంగా కూడా భారత్‌తో రష్యాకు ఎలాంటి వివాదాలు లేవు. ప్రపంచ పరిణామాలతో భవిష్యత్తు వ్యూహాలపై, పరస్పర అవగాహనపైనా రెండు దేశాలు మనసువిప్పి మాట్లాడుకునేందుకు, కీలక ఒప్పందాలకు వచ్చేందుకు ఈ భేటీ వేదికకాబోతోంది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారం, ఇంధన రంగ సహకారం, వాణిజ్యం, టెక్నాలజీ బదలాయింపు వంటి అంశాలపై చర్చ జరుగుతుంది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా భారత్‌కు రష్యా నుంచి రక్షణ సహకారం అనివార్యం. రష్యా డిఫెన్స్ టెక్నాలజీని పొందడం భారత్‌కు వ్యూహాత్మక అవసరం. రష్యా నుంచి ఆయుధాలు కొనడమే కాకుండా.. వాటిని స్వదేశంలోనే తయారుచేసుకోవడం, అలాంటి టెక్నాలజీని రష్యా నుంచి పొందడం భారత్‌కి కీలకం కాబోతోంది. రష్యా నుంచి మరిన్ని ఎస్400 ఎయిర్ డిఫెన్స్ స్క్వాడ్రన్లు, సుఖోయ్57 ఫైటర్ జెట్లను కొనేందుకు భారత్ ఆసక్తిగా ఉంది. వీటన్నిటిపైనా పుతిన్‌మోదీ మధ్య కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది. అమెరికా ఆంక్షలతో ఇంధన రంగంలో సహకారంపై కూడా రెండు దేశాల మధ్య చర్చలు జరగొచ్చు. భారత్‌రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ ఢిల్లీకి రావడం 2021 తర్వాత ఇదే మొదటిసారి. పోయినేడాది అక్టోబరులో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు రష్యా ఆతిథ్యమిచ్చింది. ఆ సమయంలో పుతిన్, మోదీ సమావేశమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ప్రధాని మోదీ 2024 జూలైలో తొలిసారి రష్యా వెళ్లారు. ఆ సమయంలో కూడా ఇద్దరు నాయకులు కలుసుకున్నారు. మోదీ మూడవ పదవీకాలంలో తొలి ద్వైపాక్షిక పర్యటన కూడా ఇదే. అణుశక్తి, సాంకేతికత, వ్యాపార రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించుకోవడానికి, రష్యా, భారత్ రెండూ శక్తివంతమైన మిత్రదేశాలన్న సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చేందుకు పుతిన్ టూర్ ఉపయోగపడుతుంది.

# కోకాపేటలో కోట్ల వర్షం

( మొదటిపేజీ తరువాయి )

ధర రూ. 131 కోట్లు, ప్లాట్ నెం. 20లో ఎకరం ధర రూ. 118 కోట్లు పలికింది. తాజా వేలంతో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ గణనీయమైన ఆదాయాన్ని ఆర్జించింది. మూడో విడతలో విక్రయించిన 8.04 ఎకరాల ద్వారా హెచ్ఎండీఏకు రూ. 1,000 కోట్ల మేర ఆదాయం సమకూరింది. ఇప్పటివరకు మూడు విడతల్లో విక్రయించిన ఆరు ప్లాట్లలోని మొత్తం 27 ఎకరాలకు కలిపి రూ. 3,708 కోట్ల భారీ ఆదాయం లభించింది. హెచ్ఎండీఏ మొత్తం 44 ఎకరాల భూమిని నాలుగు విడతల్లో వేలం వేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా.. డిసెంబర్ 5న కోకాపేట గోల్డెన్ మైల్‌లోని 2 ఎకరాలు, మూసాపేటలోని 15 ఎకరాలకు ఈవేలం నిర్వహించనుంది. కోకాపేటలో ఈ సారి ధరలు స్వల్పంగా తగ్గినా.. ఈ వేలం ప్రక్రియ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ బలమైన పునాదులపై ఉందని.. పెట్టుబడులకు ఇప్పటికీ విపరీతమైన డిమాండ్ ఉందని స్పష్టం చేస్తోంది. రాబోయే వేలంలో ధరలు ఎలా పలకనున్నాయో అనేది మార్కెట్ ధోరణిని మరింత స్పష్టంగా తెలియజేస్తుంది. మొత్తం మూడు విడతల్లో ఆరు ప్లాట్లలోని 27 ఎకరాలకు హెచ్ఎండీఏకు 3,708 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ సారి మొత్తం 44 ఎకరాల భూమిని నాలుగు విడతల్లో ఈ వేలం వేయనుంది హెచ్ఎండీఏ. కోకాపేట లోని 29 ఎకరాలు, మూసాపేట లోని 15 ఎకరాల భూమికి వేలం వేయనుంది. కోకాపేట గోల్డెన్ మైల్ లోని 2 ఎకరాలు, మూసాపేట లోని 15 ఎకరాలకు డిసెంబర్ 5న ఈ వేలం వేయనుంది హెచ్ఎండీఏ. కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్లో ప్లాట్లను కొనుగోలు చేసే వారికి ఆకాశమే హద్దుగా ఎన్ని ఫ్లోర్లయినా నిర్మించుకునేందుకు అనుమతులు ఇస్తారు. ఈ లేఅవుట్లో అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేశారు. దాదాపు 300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. 40 ఎకరాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించారు. ఇందులో సైక్లింగ్ట్రాక్స్ , 45 మీ. వెడల్పైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలను కల్పించారు. అలాగే కమర్షియల్, రెసిడెన్సీ, ఎంటర్‌టైన్‌మెంట్ల అవసరాలకు భవనాలు నిర్మించుకునేందుకు అనుమతించనున్నారు. హెచ్ఎండీఏ 2021 జూన్ 10న మొదటి విడత ఈవేలాన్ని ఎంఎస్‌టీసీ పోర్టల్ ద్వారా నిర్వహించింది. కోకాపేట్‌లోని నియోపోలిస్ లేఅవుట్‌లో 8 ప్లాట్లు వేలం శారు. అప్పట్లో అప్‌సెట్ ప్రైస్ ఎకరానికి రూ.25 కోట్లు పెట్టారు. బిడ్ రేంజ్ ఎకరానికి రూ.31.2 నుంచి 60.2 కోట్ల వరకు పలికింది. గరిష్ఠ బిడ్ రూ.60 కోట్లు ఒక ఎకరం ఫ్లాట్‌కు పెట్టి కొనుగోలు చేశారు. ఐదేళ్లలోనే ఈ రేటు రూ. 131 కోట్లకు చేరుకుంది. ప్రెస్టీజ్ గ్రూప్ వంటి ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ వేలం హైదరాబాద్‌ను దేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ హాట్‌స్పాట్‌గా మారింది. 2023 ఆగస్టు 3న రెండో విడత వేలం జరిగింది. 7 ప్లాట్లు 3.6 నుంచి 9.71 ఎకరాల వరకు ఉన్నాయి. అప్‌సెట్ ప్రై ధర ఎకరానికి రూ.35 కోట్లు కానీ ఎకరానికి రూ.67.25 నుంచి 100.75 కోట్ల వరకు కొనుగోలుచేశారు. గరిష్ఠ బిడ్ రూ.100.75 కోట్లు రాజపుష్పా ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ - 3.6 ఎకరాల ప్లాట్‌కు దక్కించుకుంది.



# దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు

- ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్ కౌంటర్ కలకల రేపింది
- మావోయిస్టులు, భద్రతాబలగాల మధ్య ఎదురుకాల్పులు
- ఘటనాస్థలిలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు
- మావోయిస్టుల కాల్పుల్లో ముగ్గురు జవాన్లు మృతి
- 12 మంది మావోయిస్టులు మృతి చెందారు
- బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ వివరాలు వెల్లడించారు
- డీఆర్‌జీ బృందాలు కూంబింగ్ ఆపరేషన్స్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్ కౌంటర్ కలకల రేపింది. బీజాపూర్‌లో మావోయిస్టులు, భద్రతాబలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు, ఇద్దరు పోలీసులు మృతి చెందారు. ఘటనాస్థలిలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మృతి చెందిన మావోయిస్టుల వివరాలను గుర్తించాల్సి ఉందని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. మావోయిస్టుల కాల్పుల్లో ముగ్గురు జవాన్లు చనిపోయారని వెల్లడించారు. 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. 'ఆపరేషన్ కగార్'లో భాగంగా భైరామ్‌గఢ్ పరిధిలోని కేశ్‌కుతుల్ అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు భద్రతా దళాలు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయని తెలిపారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులను అడ్డుకుని, ధ్వంసం చేయడానికి దాదాపు 50 మంది మావోయిస్టులు ప్రయత్నిస్తుండగా భద్రతా బలగాలు వారిపై మెరుపుదాడి దిగాయని వెల్లడించారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఐజీ సుందర్ రాజ్ వెల్లడించారు. సీఆర్పీఎఫ్, స్పెషల్ టాస్క్‌ఫోర్స్, డీఆర్‌జీ బృందాలు కూంబింగ్ ఆపరేషన్స్ లో పాల్గొన్నాయని తెలిపారు.

ఆపరేషన్ కగార్ అంటూ డెడ్‌లైన్ పెట్టుకుని మరీ, కేంద్రప్రభుత్వం దూకుడు మీద ఉంటే, మావోయిస్టులు లొంగిపోతాం, ఆయుధాలు వదిలేస్తామని అంటున్నారు. కాల్పుల విరమణ కోసం మరో తేదీని మావోయిస్టులు ప్రకటించడం సంచలనంగా మారింది. జనవరి 1న ఆయుధాలు వదిలి అంతా లొంగిపోతామని ఎంఎంసి జోన్ ప్రతినిధి పేరిట లేఖ విడుదల అయ్యింది. టాప్ కమాండర్లు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో బలహీనమైన మావోయిస్టు పార్టీ, మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చి కల్లా మావోయిజాన్ని నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకుది కేంద్ర ప్రభుత్వం. 'ఆపరేషన్ కగార్' పేరుతో వరుసగా మావోయిస్టులను ఏరివేస్తోంది. ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. జనవరి 1న సాయుధ విరమణ చేస్తామని పేర్కొంది. ఈ మేరకు ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో ప్రకటన విడుదల చేసింది. ఈ లేఖ మావోయిస్టు ఉద్యమ చరిత్రలో ఒక మలుపుగా మారే అవకాశం ఉంది.

నిషేధిత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) సభ్యులు ఫిబ్రవరి 15, 2026 వరకు తమ సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. కొన్ని రోజుల తరువాత, మహారాష్ట్రమధ్యప్రదేశ్‌ఛత్తీస్‌గఢ్ (ఎంఎంసి) ప్రత్యేక ప్రాంతీయ కమిటీ జనవరి 1, 2026 ను ఆయుధాలను విడిచిపెట్టి, ప్రభుత్వ పునరావాస విధానాన్ని ఆమోదించడానికి తేదీగా ప్రతిపాదించింది. నవంబర్ 27 ఎంఎంసీ ప్రతినిధి అనంత్ విడుదల చేసిన పత్రికా ప్రకటనను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, హోంమంత్రి విజయ్ శర్మ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌లకు ఉద్దేశించి పంపారు. ముక్కలు ముక్కలుగా లొంగిపోయే బదులు సామూహికంగా ఆయుధాలను వీడవయడానికి పార్టీ సిద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. అరెస్టులు, ఎన్‌కౌంటర్‌లతో సహా అన్ని కార్యకలాపాలను భద్రతా దళాలు ప్రతిపాదిత తేదీ వరకు నిలిపివేయాలని ఎంఎంసి అభ్యర్థించింది. ఈ సమయంలో చెల్లాచెదురుగా ఉన్న తమ సహచరులను సంప్రదించడానికి ప్రయత్నిస్తామని ఎంఎంసీ ప్రతినిధి తెలిపారు. ఆపరేషన్ కగార్ ఈ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుందని లేఖలో పేర్కొన్నారు. సహకారాన్ని అందించే రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం మంత్రి ముందు లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆ బృందం పేర్కొంది. ఛత్తీస్‌గఢ్‌లో సతీష్ దాదా, మహారాష్ట్రలో సోను దాదా వంటి మునుపటి ఉన్నత స్థాయి లొంగుబాటులను లేఖలో ఉదహరించారు. రాజకీయ నాయకత్వం ముందు ఇలాంటి ప్రతీకాత్మక లొంగుబాటును తాము ఇష్టపడతామని పేర్కొన్నారు.

అంతేకాదు కార్యకర్తలు ప్రశాంతంగా ఉండాలని, అన్ని కార్యకలాపాలను నిలిపివేయాలని, హఠాత్తు చర్యలను నివారించాలని, వ్యక్తిగత లొంగుబాటుకు దూరంగా ఉండాలని ఆ బృందం విజ్ఞప్తి చేసింది. ఈ సంవత్సరం పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాన్ని పాటించబోమని కూడా లేఖలో పేర్కొంది. ప్రాంతీయ రేడియో వార్తల బులెటిన్‌లకు రెండు రోజుల ముందు ఈ ప్రకటనను ప్రసారం చేయాలని, బులెటిన్‌లకు కనీసం పది రోజుల ముందు కార్యకర్తల కోసం ఆడియో సందేశాన్ని ప్రసారం చేయాలని ఎంఎంసీ మూడు రాష్ట్రాలను అభ్యర్థించింది. ఈ ప్రక్రియకు మద్దతు ఇవ్వాలని ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులకు ఎంఎంసీ విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలకు సందేశాన్ని తెలియజేయాలని, శాంతియుత మార్పుకు మద్దతు ఇవ్వమని సీనియర్ నేతలు సోను దాదా, సతీష్‌దాదాలకు చేసిన అభ్యర్థనతో ఈ విజ్ఞప్తి ముగుస్తుంది. ఛత్తీస్‌గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ ఇటీవల ఇచ్చిన ప్రజా ప్రతిస్పందనను ఎంఎంసీ ప్రతినిధి లేఖలో ప్రస్తావించారు. దీనిలో లొంగుబాటు ప్రక్రియను ప్రారంభించడానికి 1015 రోజులు సరిపోతాయని ఆయన సూచించారు. ప్రతిపాదనలు, డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవడానికి ఆయన బహిరంగంగ స్వాగతిస్తూ, ఈ కాలపరిమితి సరిపోదని ఎంఎంసీ పేర్కొంది. కానీ జనవరి 1వ తేదీ ప్రభుత్వానికి ఆమోదయోగ్యంగా ఉండాలని స్పష్టం చేసింది.

## 'మొంథా' నష్టానికి సహాయం అందించాలి

**వరంగల్ ఎంపీ కడియం కావ్య**

**విశాలభారతి, వరంగల్:** మొంథా తుఫాన్ వల్ల వరంగల్‌లో జరిగిన నష్టానికి కేంద్రం సహాయం అందించాలని ఎంపీ కడియం కావ్య అన్నారు. తుఫాను వల్ల కలిగిన భారీ నష్టంపై ఎంపీ లోక్‌సభ జీరో అవర్‌లో గళమెత్తారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 200 మిల్లీమీటర్లకు పైగా వర్షం కురవడంతో శివనగర్, ఎస్ఎన్‌నగర్, డీకేనగర్ సహా 45 కాలనీలు తీవ్రంగా మునిగిపోయాయని చెప్పారు. భారీ వర్షాల సమయంలో 1,200 మందిని 12 రిలీఫ్ క్యాంపులకు తరలించాల్సి వచ్చిందని వెల్లడించారు. అమృత్ 2.0 కింద ప్రత్యేక నిధులు మార్చి 2026లోగా విడుదల చేయాలని, జీ డబ్ల్యూఎంసీ మౌలిక వసతులపై ఉన్నత స్థాయి ఆడిట్ ఆదేశించాలని, రహదారి పునర్నిర్మాణానికి రూ.100 కోట్లు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కేంద్రాన్ని కోరారు.

**డిజిటల్ విస్తరణపై దృష్టి సారించాలి..**

వరంగల్‌లో డిజిటల్ సేవల విస్తరణపై కేంద్ర దృష్టి సారించాలని ఎంపీ లోక్‌సభలో ప్రశ్నించారు. 5జీ సేవలు, పోస్టల్ సేవల డిజిటలీకరణ, డిజిటల్ సాక్షరత, సైబర్ భద్రతపై ఎంపీ వివరణ కోరారు. ఈ మేరకు జిల్లాలో 5జీ సేవల విస్తరణ కోసం ఇప్పటి వరకు 209 బీటీఎస్ టవర్లు ఏర్పాటు చేసినట్లు కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. దీంతో వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు. ప్రజల డిజిటల్ భద్రతను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ అన్నారు. వరంగల్ డిజిటల్ అభివృద్ధికి కేంద్రం నుంచి మరింత సహకారం అందించాలని కోరారు.



# 'రాహుల్ విఫలం'

- చెన్నైలోని ఇగ్నిషన్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు
- ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మాట్లాడారు
- బీజేపీకి స్థానిక పార్టీలే ప్రత్యామ్నాయం అన్నారు
- కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ కోసం చాలా కష్టపడ్డారని తెలిపారు
- ప్రతిపక్షాల్లో ఐక్యత లేకపోవడం పెద్ద సమస్యగా మారిందన్నారు
- భవిష్యత్తులో థర్డ్ ఫ్రంట్ సాధ్యమనేనన్నారు
- రాహుల్‌గాంధీకి ఉన్న విజన్ ఏంటో తెలియడం లేదు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

భవిష్యత్తులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ఎప్పటికైనా ప్రత్యామ్నాయం ప్రాంతీయ పార్టీలేనని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. శివ్‌నాడార్ ఫౌండేషన్ చెన్నైలో మంగళవారం ఏర్పాటుచేసిన 'ఇగ్నిషన్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో మాట్లాడుతూ.. తన తండ్రి కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ కోసం చాలా కష్టపడ్డారని, పలు ప్రాంతీయ పార్టీలకు పిలుపునిచ్చినా వారు ముందుకు రాలేదని తెలిపారు. భవిష్యత్తులో థర్డ్ ఫ్రంట్ సాధ్యమనేనన్నారు. కేంద్రంలో బలంగా ఉన్న బీజేపీ, కాంగ్రెస్‌లను పైకి రాకుండా చేయడంలో తమిళనాడు రాజకీయాలు చక్కగా పనిచేస్తున్నాయని వివరించారు.

దేశంలోని ప్రతిపక్షాల్లో ఐక్యత లేకపోవడం పెద్ద సమస్యగా మారిందని కేటీఆర్ అన్నారు. "కాంగ్రెస్ పార్టీ వ్యక్తుల్ని ఎంచుకోవడంలో విఫలమవుతోంది. ఆ పార్టీ పునరాలోచించాల్సిన అవసరముంది. ప్రతిపక్షంలో ఉన్న రాహుల్‌గాంధీకి దేశంపై ఉన్న విజన్ ఏమిటనేది నాకైతే తెలియడంలేదు. ఆయన ఏ రోజూ స్టార్టప్స్, ఆవిష్కరణలు, ప్రపంచస్థాయి యూనివర్సిటీల గురించి మాట్లాడటం నేను వినలేదు. ఈ తరహా ప్రవర్తనతో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడులోని డీఎంకేకి కాంగ్రెస్‌తో ముప్పు వాటిల్లవచ్చు. మరోవైపు బీజేపీ నేతలు జాతి వ్యతిరేక భావాలతో ముందుకెళ్తున్నారు. ఎప్పుడూ పాకిస్థాన్, బంగ్లాదేశ్, హిందూ, ముస్లింల గురించే మాట్లాడుతుంటారు. ఆ పార్టీని వచ్చే ఏడాది తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో ప్రజలు గట్టిగా వ్యతిరేకిస్తారు'' అని అన్నారు. బ్యూరోక్రసీ నిర్వహణ రాజకీయ నేతలకు ఎదురయ్యే పెద్ద సమస్య అని ఓ ప్రశ్నకు కేటీఆర్ బదులిచ్చారు. 'మేం ఎన్నో ఏళ్లుంటాం. ఆ లీడర్లు ఐదేళ్లే ఉంటారు' అనే భావన అధికారిక వ్యవస్థలో ఉందన్నారు. నేతలకు న్యాయవ్యవస్థ రెండో సమస్యగా ఉందన్నారు. కోర్టుల్లో 5 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నా వాటి పరిష్కారానికి పకడ్బందీ వ్యవస్థ తీసుకురాలేదన్నారు.

ఏఐ కారణంగా ఉద్యోగాలు పోతున్నాయనే ప్రశ్నకు కేటీఆర్ బదులిస్తూ ఏఐ అనేది ముప్పు కాదని, బ్రహ్మాండమైన అవకాశమని తెలిపారు. ప్రస్తుతం భారత్ అనుకున్నంత పురోగతి సాధించడంలేదనే విషయాన్ని ఉటంకిస్తూ.. '1980ల్లో చైనా, భారత్ రెండూ జీడీపీలో ఒకేలా ఉండేవి. 40 ఏళ్ల తర్వాత చైనా ఆరు రెట్లు ముందుకెళ్లింది. వారు 20 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడుతుంటే, భారత్ 3.9 ట్రిలియన్ డాలర్ల గురించి మాట్లాడుకుంటోంది. చైనా పాలసీల్లో సుస్థిరత, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉన్నాయి. ఇండోనేసియా, వియత్నాం సైతం తయారీ రంగంలో ముందున్నాయి. ఆ స్థాయిలో భారత్ లేకపోవడం నిరాశకు గురిచేస్తోంది' అని వివరించారు. ప్రధాని మోదీ ఎన్డీయే అధికారంలో ఉన్న రాష్ట్రాలకెళ్లి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటున్నారని, అదే నిజమైతే, దేశంలో 28 డబుల్ ఇంజిన్లు బాగా పనిచేసి దేశాన్ని ప్రపంచంలోనే రెండో స్థానంలో నిలిపేవన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణలో రాజకీయాలు చేసుకోవచ్చని, ఆయనను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. అయితే, జాతీయ నాయకుడు రాహుల్ గాంధీని విమర్శిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ కుటుంబం రాజకీయ లబ్ధి పొందిందని ఆరోపించారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి, ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమని, కేసీఆర్ కుటుంబం ఉద్యమం జరుగుతున్నప్పుడే రాజకీయంగా ఎదిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విలువల్లేని రాజకీయాలు ఏమాత్రం మంచిది కాదని ఆయన హితవు పలికారు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి మరోసారి ఇష్టానుసారంగా మాట్లాడవద్దని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని గుర్తు చేశారు. కేటీఆర్ తెలంగాణలో రాజకీయం చేసుకోవచ్చని, కానీ రాహుల్ గాంధీని విమర్శించవద్దని ఆయన తేల్చి చెప్పారు.

# ఎన్నికల తర్వాత భూధార్ కార్డులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో భూరికార్డుల నిర్వహణను మరింత పారదర్శకంగా.. పటిష్టంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన 'భూభారతి' విధానంలో కఠినమైన నియమ నిబంధనలను పొందుపరిచామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. ధరణి పోర్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి, భూవివాదాలు న్యాయస్థానాలకు వెళ్లకుండా నివారించడానికి ఉద్దేశించిన అంశాలను వివరించారు. ధరణి పోర్టల్‌లో గత ప్రభుత్వం దాచిన అనేక 'సీక్రెట్ లాకర్లను' కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెరిచి.. భూరికార్డుల సమస్యలను వెలికి తీసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు వచ్చిన 9 లక్షల ఫిర్యాదులలో చాలా వరకు న్యాయపరమైన అంశాలు ఉన్నవాటిని పరిష్కరించామని పొంగులేటి తెలిపారు. ఈ చారిత్రక ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ భూభారతి ద్వారా మరింత సులభతరం కానుంది. భూభారతిని రూపొందించడంలో తమ లక్ష్యం.. ప్రతి చిన్న విషయానికి భూవివాదాలు కోర్టులకు వెళ్లకుండా అడ్మినిస్ట్రేటివ్ స్థాయిలో పరిష్కారం చూపించడమేనని మంత్రి స్పష్టం చేశారు. భూభారతి విధానంలో అత్యంత కీలకమైన అంశం భూధార్ కార్డుల జారీ. భూమికి సంబంధించిన సమగ్ర వివరాలు కలిగిన ఈ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. సమగ్ర సర్వే ద్వారా అన్ని భూములను అధికారిక రికార్డుల్లోకి ఎక్కించిన తర్వాత.. స్థానిక సంస్థల ఎన్నికలు (సర్పంచ్ ఎన్నికలు) పూర్తయిన వెంటనే గ్రామాల్లో భూధార్ కార్డులను పంపిణీ చేస్తామని మంత్రి ప్రకటించారు. ఎవరి పేరుపై భూమి రిజిస్టర్ అయి ఉంటుందో వారికి ఈ కార్డులను పంపిణీ చేసే అవకాశాలు ఉన్నాయి. హైదరాబాద్‌లోని హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ పరిరక్షణ కోసం ఉద్దేశించిన జీవో 111 పరిధిలో కూడా ప్రభుత్వం చట్టబద్ధంగానే వ్యవహరిస్తుందని.. ఈ ప్రాంతాల అభివృద్ధిపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. చివరగా.. తన కుమారుడిపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని కొట్టిపారేసిన మంత్రి, నిజం నిలకడ మీద తెలుస్తుందని స్పష్టం చేశారు. భూరికార్డుల విషయంలో పారదర్శకత కోసం ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని తెలిపారు.

దశాబ్దాల నుంచి పది 33 జిల్లాల్లో 413 గ్రామాలకు నక్షాలు లేవు. ఈ గ్రామాలకు పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు ప్రాంతాల్లో ఐదు రెవెన్యూ గ్రామాల్లో నక్షాలతో పాటు సర్వే నంబర్లు ఇచ్చామన్నారు. 1948లో 40 లక్షల సర్వే నంబర్లు ఉండేవి. ఇప్పుడు 2.42 కోట్ల సర్వే నంబర్లుగా మారాయి. దీనికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే ఐదు గ్రామాల్లో కొత్త సర్వే నంబర్లు ఇవ్వడంతో పాటు భూమికి హద్దులు నిర్ణయించాం. భూ ధార్ నంబర్ కూడా ఇస్తున్నామన్నారు. రెడీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. విడతల వారీగా 413 గ్రామాల్లో మొదలు పెడతామన్నారు. 373 గ్రామీణ రెవెన్యూ గ్రామాల్లో ఫేజ్ 2 లో తీసుకోబోతున్నామన్నారు. సర్వే, బౌండరీస్, బై నంబర్లు, భూధార్ కార్డులు కూడా జారీ చేస్తామన్నారు. థర్డ్ ఫేజ్ లో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో చేపడతామన్నారు. మోడల్ ప్రాజెక్టుగా వివాదం లేని, అభద్రత లేని భూమి రికార్డులను రూపొందిస్తామన్నారు. వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం. పదే పదే ఆ ప్రభుత్వాన్ని గుర్తు చేయడానికి నాకే సిగ్గనిపిస్తున్నది. కొత్త వ్యవస్థను నెలకొల్పేందుకు కొద్దిగా లేట్ అయినా చేస్తున్నామన్నారు. ఇచ్చిన ప్రతి మాటను అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో 10519 రెవెన్యూ గ్రామాల్లో మొదటి విడత ఆరు వేల మంది జీపీవో వ్యవస్థను రూపొందించామన్నారు. వారితో సర్వే, రికార్డులు, సరిహద్దుల వ్యవస్థను సక్రమంగా చేసేందుకు వీళ్లను ఉపయోగించుకుంటామన్నారు. భూధార్ యాప్ లో బ్యాంక్ అకౌంట్ మాదిరిగానే రికార్డులు ఉంటాయి. ఎన్ఐసీకి ఈ బాధ్యతలను అప్పగించినట్లు చెప్పారు. సర్వే మ్యాప్ కూడా ఫిక్స్ చేస్తున్నట్లు తెలిపారు. కో ఆర్డినేట్స్ కూడా భూధార్ లో పేర్కొంటున్నట్లు వివరించారు. భూధార్ కాన్సెప్ట్ ని పూర్తి సెక్యూరిటీతో చేస్తామన్నారు. డిసెంబరులోనే నక్షాలు లేని 373 గ్రామాల్లో సెకండ్ ఫేజ్ లో భూధార్ కార్డులు జారీ చేస్తామన్నారు. రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చడం వల్లే తమకు ఆలస్యమవుతుందన్నారు. అందుకే పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు. అనుకున్న దాని కంటే కాస్త ఆలస్యం అవుతుంది. కానీ పక్కాగా చేస్తామన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ వ్యవస్థలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక సంస్కరణలు చేపట్టాం. ఇంకా చేయాల్సింది ఉందన్నారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు చర్యలు చేపడుతామన్నారు. స్లాట్ విధానాన్ని తీసుకొచ్చాం. దీని వల్ల కొనుగోలు, అమ్మకందార్లకు సౌకర్యవంతంగా ఉందన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఒకే చోట నిర్మించడం ద్వారా ప్రజలకు మేలు కలుగుతుందన్నారు.




# వాహనాల మరమ్మతులో జాప్యం ఉండొద్దు

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్**

**విశాలభారతి, వరంగల్:**

వాహనాల మరమ్మతులో జాప్యం లేకుండా చూడాలని అధికారులను జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు. బుధవారం మమునూరు ప్రాంతంలో ఎస్‌వి వెహికల్ షోరూంకు మరమ్మతుల కోసం వచ్చిన బల్దియా వాహనాలను, పోతన నగర్ లో గల సెకండ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ ను కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. వాహనాలను ఎంత సమయం లో రిపేర్ లు పూర్తి చేస్తున్నారని, వాహనాలకు ఎన్ని రకాల మరమత్తులు చేపడుతున్నారని యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వాహనాల మరమ్మతులో జాప్యం లేకుండా చూడాలని, షోరూంలో రిపేరింగ్ లో ఆలస్యం జరిగితే అట్టి ప్రభావం శానిటేషన్ పై పడుతుందని అన్నారు. కావున బల్దియా వాహనాలు వచ్చిన తరుణం లో సాధ్యమైనంత తొందరగా పూర్తి చేసి పంపించాలని సూచించారు. బల్దియా పోతన నగర్ లో 3 కంపాక్టర్ లు సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోయాయని తెలియజేయగా కమిషనర్ మాట్లాడుతూ సంబంధిత దేవాజ్ఞ ఏజెన్సీ వెంటనే వాటికి మరమత్తులు పూర్తి చేసేలా చూసి చెత్త తరలింపులో జాప్యం లేకుండా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. కార్యక్రమంలో ఈఈలు మహేందర్, రవి కుమార్, మాధవి, లత, ఏఈ లు సంతోష్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# 'జై తెలంగాణ.. జై ఆంధ్ర'

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ వారి దిష్టి తగలడం వల్లే కోనసీమ కొబ్బరి చెట్లు పాడవుతున్నాయనే అర్థంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఘాటుగా స్పందించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పవన్ కల్యాణ్ ముందు నుంచీ తెలంగాణకు వ్యతిరేకి అంటూ కవిత ధ్వజమెత్తారు. తెలంగాణ నాయకుల దిష్టి కళ్లతోని కోనసీమ పాడైంది అంటూ కవిత చేసిన వ్యాఖ్యలపై కవిత అభ్యంతరం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయంటూ మండిపడ్డారు. డిప్యూటీ సీఎంగా ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని హితవు పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకంగా పవన్ కల్యాణ్ గతంలో చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. ఇప్పటికీ తెలంగాణ పట్ల పవన్ కల్యాణ్ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదు అని ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు.

తెలంగాణ నాయకుల దిష్టి కళ్లతోని కోనసీమ పాడైందని పవన్ కల్యాణ్ మాత్రమే అనుకుంటున్నారని కానీ తమ రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ అలా అనుకోలేదు అని ఎమ్మెల్సీ కవిత చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రజలు ఎప్పుడూ ఇతరులకు హాని చేయాలని... పక్క రాష్ట్రాల నుంచి ఏదైనా లాక్కోవాలని అనుకోలేదని ఆమె స్పష్టం చేశారు. 'మేము బాగుండాలని కోరుకుంటాం కానీ పక్కవాడి నుంచి ఏమి లాక్కోము'అని ఎమ్మెల్సీ కవిత చెప్పుకొచ్చారు. 'తెలంగాణను కోనసీమగా మార్చాలని అనుకున్నాం. కోనసీమలో ఉన్నంత సమృద్ధి, అందం, ప్రశాంతత తమ రాష్ట్రంలోనూ ఉండాలని కోరుకుంటాం అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పవన్ కల్యాణ్ తప్పుగా అర్థం చేసుకున్నారని కవిత ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అవుతుందని...రాష్ట్ర ప్రజలు ఇప్పటికీ ఉమ్మడి సోదరభావాన్ని కొనసాగిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత వెల్లడించారు. 'రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లైనా జై తెలంగాణ, జై ఆంధ్ర అంటున్నాం అని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. విభజన జరిగినప్పటికీ, ఇరు ప్రాంతాల ప్రజల మధ్య ఉన్న సాంస్కృతిక మరియు భావోద్వేగ అనుబంధం చెక్కుచెదరలేదని కవిత చెప్పుకొచ్చారు. ఒక రాజకీయ నాయకుడిగా మరియు డిప్యూటీ సీఎం వంటి కీలకమైన పదవిలో ఉన్న వ్యక్తిగా పవన్ కల్యాణ్ ఉద్రిక్తతలను పెంచే విధంగా మాట్లాడటం సరికాదని ఎమ్మెల్సీ కవిత అభిప్రాయపడ్డారు. తెలుగు రాష్ట్రాల మధ్య సామరస్య వాతావరణం ఉండాలని... స్నేహపూరిత ధోరణి ఉండాలని అంతేకానీ ఇటువంటి విమర్శలు అనవసరమైన విభేదాలకు దారితీసేలా వ్యాఖ్యలు చేయకూడదని అన్నారు. ఇకనైనా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యల విషయంలో మరింత బాధ్యతగా వ్యవహరించాలి అని ఎమ్మెల్సీ కవిత సూచించారు.

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఇవే**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నవంబర్ 26న ఆంధ్రప్రదేశ్‌లోని డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిర్వహించిన పల్లెపండుగ 2.0లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకరగుప్తం మెజర్ డ్రెయిన్ లోంచి వస్తున్న సముద్రపు జలాల కారణంగా దెబ్బతిన్న కొబ్బరి చెట్లను పరిశీలించి బాధిత రైతులతో ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గోదావరి జలాలు అన్నపూర్ణగా భాసిల్లుతున్నాయి.

# సీఎం రేవంత్ క్షమాపణలు చెప్పాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, హైదరాబాద్ పారిశ్రామిక విధానాలు, అలాగే సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఏర్పడిన సమయంలో మిగులు నిధులతో ఉన్న రాష్ట్రం, ఇప్పుడు అప్పుల రాష్ట్రంగా మారిందని ఆయన అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న అప్పుల బాటలోనే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడుస్తోందని ఆరోపించారు. ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడానికి కూడా భూములు అమ్మాల్సిన దుస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. భూములు అమ్మకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి పూట గడవని పరిస్థితి నెలకొందన్నారు. గతంలో సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మాలని ప్రభుత్వం ప్రయత్నించినప్పుడు సుప్రీంకోర్టు గట్టిగా అడ్డుకుందని గుర్తుచేశారు. అయినప్పటికీ ఇప్పటికీ ప్రభుత్వంలో అదే ధోరణి కొనసాగుతోందని వ్యాఖ్యానించారు.

హైదరాబాద్‌లో భారీ భూ దందాకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని, పారిశ్రామిక వాడలను నగరం నుంచి తరలించి ఆ భూములను కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అప్పగించాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. 9 వేల ఎకరాల భూమిని పారిశ్రామిక జోన్ నుంచి కమర్షియల్ జోన్‌గా మార్చేందుకు ప్రభుత్వం జీవో నెంబర్ 27ను తీసుకొచ్చిందని, దీనిపై పారిశ్రామిక వేత్తలు, కార్మికులతో ఎలాంటి చర్చలు జరగలేదన్నారు. ఇలాంటి కీలక విధాన నిర్ణయాలు తీసుకునే ముందు నిపుణులతో చర్చించి అధ్యయనం చేయాల్సి ఉందని కిషన్ రెడ్డి సూచించారు. గతంలో ఒక మేధావిగా పేరున్న కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును గుదిబండగా మార్చారని విమర్శించారు. ఇప్పుడు మరో మేధావి వచ్చారని, తాను ఎక్స్‌పర్ట్‌నని రేవంత్ రెడ్డి చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కానీ ఈ విధానాలు పారిశ్రామిక వేత్తలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా మాత్రమే ఉంటున్నాయని ఆరోపించారు.

హైదరాబాద్ పారిశ్రామిక వాడల్లో పని చేస్తున్న లక్షలాది కార్మికుల భవిష్యత్తు గురించి సీఎం ఒక్కసారి కూడా ఆలోచించారా అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఓఆర్ఆర్ వెనుకభాగంలో, బయట ప్రాంతాల్లో ఉన్న రైతులు ఎంతోకాలంగా భూముల బదలాయింపు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కానీ పారిశ్రామిక వేత్తలకు మాత్రం ప్రత్యేక న్యాయం జరుగుతోందని, ఇది స్పష్టమైన అవినీతి జీవోగా ఆయన అభివర్ణించారు. రైతులకు ఒక న్యాయం, పరిశ్రమల వారికి మరో న్యాయమా? అంటూ ప్రశ్నించిన ఆయన, బెంగళూరులో ట్రాఫిక్ సమస్యల కారణంగా అనేక కంపెనీలు అక్కడి నుంచి వెనక్కి వెళ్లిపోయాయని ఉదాహరణగా చెప్పారు. అదే పరిస్థితి హైదరాబాద్‌కు రాకూడదంటే సమగ్ర అధ్యయనం అవసరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ విషయంపై స్టడీ చేశారని, డబ్బులు ఎలా దిగువ నుంచి పైకి తీసుకు రావాలోనే అధ్యయనం చేశారా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే హైదరాబాద్ చుట్టుపక్కల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, ట్రాఫిక్ సమస్య రోజురోజుకీ తీవ్రమవుతోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితిలో జీవో నెంబర్ 27 తీసుకురావడం నగరంపై మరింత భారాన్ని మోపినట్టేనని అన్నారు. ఈ జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని, జోనింగ్ విధానంపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలపైనా కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అహంకారంతో హిందూ దేవుళ్లను కించపరచడం తగదని అన్నారు. వెంటనే హిందూ సమాజానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి హిందూ దేవుళ్లను కించపరచడం అలవాటుగా మారిందని ఆరోపించారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల సమయంలో కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసినట్టు గుర్తు చేసిన ఆయన, ఇతర మతాలపై ఇదే విధంగా మాట్లాడే ధైర్యం కాంగ్రెస్‌కు ఉందా అని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ కూడా హిందుగాళ్లు.. బొందుగాళ్లు అంటూ మాట్లాడారని, అందుకే ఆయనకు హిందువులు తగిన బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ హిందూ వ్యతిరేక పార్టీలేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. దర్శకుడు రాజమౌళి చేసిన కొన్ని వ్యాఖ్యలపైనా స్పందించిన కిషన్ రెడ్డి, హిందూ దేవుళ్లపై ఏ వ్యాఖ్యలు చేసినా అవి తప్పేనని, అయితే ఆయన ఒక ప్రైవేట్ వ్యక్తి మాత్రమేనని చెప్పారు.

# ప్రగతికి శ్రీకారం




( మొదటిపేజీ తరువాయి )

పునాదులు వేసిన గడ్డ ఇదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కరీంనగర్ ప్రజలు కీలక పాత్ర పోషించారని, అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామంటూ కరీంనగర్ వేదికగా సోనియమ్మ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని ఆయన గుర్తుచేశారు. అరవై ఏళ్ల కల నెరవేర్చిన సోనియమ్మను బుధవారం కలిసి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు ఆహ్వానం అందించి ఇక్కడికి వచ్చానని పేర్కొన్నారు. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీలను కూడా కలిసి గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించి వచ్చానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పదేళ్లు రాజకీయాలు పక్కన పెట్టి గ్రామాల్లో అందరూ ఏకమై సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకోవాలని లేదా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మెలిసి పని చేసే వారినే సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మద్యానికి ఆశపడో కాళ్లలో కట్టెలు పెట్టేవారిని ఎన్నుకుంటే అది వారికి రాజకీయంగా పనికి వస్తుందేమో కానీ మీ గ్రామాభివృద్ధికి నిధులు రావన్నారు. కేంద్రంతో కొట్లాడైనా అత్యధిక నిధులు గ్రామాలకు వచ్చే బాధ్యత తను తాను తీసుకుంటానన్నారు. కిరికిరి సర్పంచ్ లు వస్తే ఐదేళ్ల కాలం వృథా అవుతుందన్నారు. అలాంటి వారిని ఎన్నుకోవద్దని సూచించారు.



డిసెంబర్ 3కు ఒక ప్రత్యేకత ఉందదని, దుర్మార్గ పాలనను అంతమొందించి ప్రజా పాలనను తీసుకొచ్చిన రోజు ఇదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "తెలంగాణ కోసం శ్రీకాంతాచారి అమరుడైన రోజు ఇది. శ్రీకాంతాచారి ఆశయ సాధనలో భాగంగా మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. రెండున్నరేళ్లు పూర్తి చేసుకునే లోగా మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. బీఆర్ఎస్ పాలనలో లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయింది. కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతులకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి రుణ విముక్తులను చేశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 1 లక్షా 4 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చేశాం. రూ.8 వేల కోట్లు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కోసం ఖర్చు చేశాం. ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం. లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందించాం. పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. దాదాపు 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు హుస్నాబాద్‌కు సాగునీరు అందించే గండిపెల్లి, గౌరెల్లి ప్రాజక్టులను పూర్తి చేయలేదు. గత పాలకులు ప్రచారం మొదలు పెట్టేందుకు సెంటిమెంట్‌గా హుస్నాబాద్‌ను ఉపయోగించుకున్నారు. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లను అభివృద్ధి చేసుకున్నారు. కానీ, హుస్నాబాద్‌ను అభివృద్ధి చేయలేదు. గత పాలకుల్లా మేం హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయబోం. ఎన్ని నిధులైనా ఖర్చు చేసి హుస్నాబాద్‌ను అభివృద్ధి చేస్తాం'' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# అభ్యర్థుల పరేషాన్!

- ఎవరైతే ఏంటి.. గెలిచి రండి
- ఎవరికీ సపోర్టు చేయలేక చేతులెత్తేస్తున్న ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు
- వాళ్ళ కోసం కష్టపడాలి.. మాకోసం మొహం చాటేస్తారా ?
- జిల్లాలో ఎవరికి వారుగా నామినేషన్లు వేస్తున్న వైనం
- అన్ని పార్టీలకు తలనొప్పిగా రెబల్స్ నామినేషన్లు
- ఒప్పించలేక తలలు పట్టుకుంటున్న మండల స్థాయి నేతలు
- అయోమయంలో అభ్యర్థులు, దిగువ శ్రేణి కార్యకర్తలు



**కోదాడ, విశాలభారతి:** గ్రామ పంచాయితీ ఎన్నికల పోరులో పోటీ చేస్తున్న, చేయాలనుకుంటున్న అభ్యర్థులంతా పరేషాన్ గా ఉన్నారు. ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చినప్పుడు కుటుంబాలను వదిలి కష్టపడితే పంచాయతీ ఎన్నికల్లో మాత్రం జిల్లాలోని ఎమ్మెల్యే లు, ఎంపిలు, నియోజకవర్గ ఇంచార్జీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు స్పష్టమైన భరోసా కల్పించలేక పోతున్నారని అన్ని పార్టీల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నామమాత్రంగా సమావేశాలు నిర్వహించి గ్రామాల్లోని మాట్లాడుకోండి అంటూ ఉచిత సలహాలు ఇవ్వడం పట్ల తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. ఎవరైతే ఏంటి.. గెలిచి రండీ అంటూ చేతులెత్తేస్తున్నారు.

సూర్యాపేట జిల్లాలో ఇప్పటికే నామినేషన్ల పర్వం ముగించింది. మూడు దశల్లో ఎన్నికలు జరుపుతున్న ఎన్నికల కమిషన్ ఇప్పటికే మొదటి దఫా నామినేషన్ల ప్రక్రియ ముగిసి రెండోదఫాను ప్రారంభించింది. కానీ ఇప్పటికి అన్ని పార్టీల్లో అభ్యర్థులు ఫైనల్ కాకపోవడం, ఎక్కువ సంఖ్యలో నామినేషను వేయడం అన్ని పార్టీలను కలవరపెడుతోంది. ఎవరితో మేమెందుకు బద్నాం కావాలి అనుకోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు చేతులు దులుపు కొని మండల స్థాయి నేతలకు తలనొప్పులు తెచ్చిపెట్టారు. సర్పంచ్ గా, వార్డు సభ్యులుగా పోటి చేస్తున్న పెద్దల తీరుపై తీవ్రంగా తప్పుబడుతున్నారు. అభ్యర్థులను ఒప్పించి, పోటీ ఎక్కువగా ఉంటే మరో ఎన్నికల్లోనో లేదా నామినేటెడ్ పోస్టుల్లోనో భర్తీ చేస్తామని భరోసా ఇవ్వలేక పోతున్నారు. రూ లక్షలు ఖర్చు చేసి ఎన్నికల్లో నిల్చుంచే సొంత పార్టీ లోనే వ్యతిరేకత ఎక్కువగా కనిపించే పరిస్థితులు సూర్యాపేట జిల్లాలో అధికంగా కనిపిస్తున్నాయి. దీనిని అరికట్టేందుకు ప్రధాన పార్టీల పెద్దలు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల అభ్యర్థులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

**వాళ్ళ కోసం కష్టపడాలి..**
**కానీ వారు బద్నానం కావొద్దు**

అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చినప్పుడు ఆయా పార్టీల తరుపన పోటీ చేస్తున్న అభ్యర్థుల కోసం కష్టపడాలి. కుటుంబాలను, సంసార్థాలను వదులుకొని సొంత డబ్బులు ఖర్చు చేసుకుంటూ అనుచరులకు ఖర్చు పెడుతూ తిరగాలి. మా అభ్యర్థిని గెలిపించండి అంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకోవాలి. అవసరమైతే మందు, విందులు ఏర్పాటు చేసి గెలిపించుకోవాలి. తీరా సర్పంచ్ ఎన్నికలు వచ్చాక మేము పోటీచేస్తున్నాం. మాకు మా గ్రామంలో మంచి పేరుంది. తప్పకుండా గెలిచి వస్తామంటే మీ మండల స్థాయి లీడర్ల వద్ద. లేదా గ్రామ స్థాయి లీడర్ల వద్ద తేల్చుకోండి అంటూ ముఖం పైనే చెప్పేయడం పట్ల పంచాయితీ ఎన్నికల్లో బరిలో నిలుస్తున్న అభ్యర్థులు ఎమ్మెల్యేలు, ఎంపిలు, జిల్లా పార్టీల అధ్యక్షుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాళ్ళు పదవుల్లో ఉండాలి. లేదా వాళ్ళ కుటుంబ సభ్యులు పదవుల్లో ఉండాలి కానీ మేము ఉండకూడదన్న రీతిలో వారి వ్యవహార శైలి ఉండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అన్ని పార్టీలను కలవరపెడుతున్న నామినేషన్లు..**

జిల్లాలో వేసిన, వేస్తున్న అభ్యర్థుల నామి నేషన్ లను అన్ని పార్టీలను కలవర పెడుతున్నాయి. ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో తీవ్రంగా ఉంది.ఒక్కో గ్రామంలో వార్డుల్లో పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు అవుతున్నాయి. ఈ నామినేషన్ లు మండల స్థాయి నేతలకు తలనొప్పిగా మారుతోంది. గ్రామాల్లో వాళ్లే బద్నాం కావాల్సి వస్తోందని మండల స్థాయి లీడర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక తలనొప్పిగా మారుతొందని వారు అంటున్నారు. రెబల్స్ బేడధతో తామే రాజకీయాల నుంచి తప్పుకుంటామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామ పంచాయితీ ఎన్నికల పోరులో పోటీ చేస్తున్న, చేయాలనుకుంటున్న అభ్యర్థులంతా పరేషాన్ గా ఉన్నారు. ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చినప్పుడు కుటుంబాలను వదిలి కష్ట పడితే పంచాయతీ ఎన్నికల్లో మాత్రం జిల్లా లోని ఎమ్మెల్యేలు, ఎంపి లు, నియోజకవర్గ ఇంచార్జీ లు, పార్టీ జిల్లా అధ్యక్షులు స్పష్టమైన భరోసా కల్పించలేకపోతున్నారని అన్ని పార్టీల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నామ మాత్రంగా సమావేశాలు నిర్వహించి గ్రామాల్లోని మాట్లాడుకోండి అంటూ ఉచిత సలహాలు ఇవ్వడం పట్ల తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. ఎవరైతే ఏంటి.. గెలిచి రండీ అంటూ చేతులెత్తేస్తున్నారు.

అయోమయంలో కార్యకర్తలు.. దిగువ శ్రేణి నేతలు

పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో అధిక సంఖ్య లో నామినేషన్లు వేస్తుంద టంతో ఎవరి వైపు ఉండాలో తెలియక అన్ని పార్టీల్లో దిగువ శ్రేణి నేతలు, కార్యక ర్తలు అయోమయానికి గురవుతున్నారు. పంచాయితీ ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నప్పటికి అభ్యర్థుల సాదాకబాధాకాలు పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటి కైనా ఎమ్మెల్యేలు, నియోజకవర్గం ఇంచార్జీలు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీలు జోక్యం చేసుకొని రెబల్స్ బెడద తలెత్తకుండా చూడాలని అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారు.

## భారీగా కాంగ్రెస్‌లో చేరికలు



**కురవి, విశాలభారతి:** కురవి మండలం బలపాల గ్రామంలో బుధవారం రోజు ప్రముఖ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కురవి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు అంబటి వెంకటనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ స్కూల్ చైర్మన్ ఐతం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పారి ముత్తయ్య, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల కార్యదర్శి గుంతెటి శ్రీనివాస్ లను కురవి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వీరభద్రం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాలు, సామాజిక సమానత్వం, ఆర్థిక సమతుల్యతపై తీసుకుంటున్న నిర్ణయాలు తమను ఆకట్టుకున్నాయని కొత్తగా చేరిన నాయకులు తెలిపారు. మాజీ కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజోలు రెవిన్యూ పరిధిలోని సుమారు 35 ఎకరాల సాగుభూములు పేదలలో పంచడం, ఎస్సీ వర్గీకరణ చట్టం, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో దళితవాడల అభివృద్ధి వంటి కార్యక్రమాలు ప్రజల మనసుల్లో కాంగ్రెస్ పట్ల విశ్వాసాన్ని పెంచినట్లు వారు అన్నారు. 10 సంవత్సరాలు పాలించిన టీఆర్ఎస్ ప్రభుత్వం దళితుల సంక్షేమం పేరుతో చేసిన వాగ్దానాలు అమలు కాలేదని, దళితబంధు వాగ్దానంతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు



**తొర్రూర్, విశాలభారతి:** సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు అనిసీఎం రేవంత్ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు అని బిజెపి పట్టణ అధ్యక్షుడు పైన బిజెపి పట్టణ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళపై చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తూ.. తొర్రూరు బస్టాండ్ సెంటర్లో బిజెపి మండల అధ్యక్షులు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. తెలంగాణలో దేవుళ్లకు ప్రత్యేకమైనటువంటి గుర్తింపు ఉంది. దేవుళ్లను కించపరుస్తూ వ్యాకరణాలు చేయడం సరికాదని ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి తెలంగాణ దేవులపై మాట్లాడటం తెలంగాణ ప్రజానీకాన్ని కించపరచడమేనని తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని లేనిచో వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి నడిగడ్డ సందీప్, బిజెపి రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు,మంగళపెల్లి యాకన్న,జలగం రవి,గట్ల భరత్, బీజేవైఎం అధ్యక్షులు శీలం శ్రీనాథ్,జిల్లా అవుట్ రిచ్ కన్వీనర్ నూకల నవీన్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై ప్రభుత్వ వైఖరి నశించాలి



**తొర్రూర్, విశాలభారతి:** టియుడబ్ల్యుజే(ఐజే) ఆధ్వర్యంలో హైదరాబాదులో చేపట్టిన ఆధ్వర్యంలో హైదరాబాదులో చేపట్టిన జర్నలిస్టుల మహాధర్నా కార్యక్రమానికి తరలివెళ్లిన తొర్రూర్ జర్నలిస్టులు. జర్నలిస్టు సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ప్రధాన డిమాండ్లతో నూతన అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, వృత్తి కమిటీలు ఏర్పాటు చేయాలి, పెన్షన్ ఇవ్వాలని ప్రధాన డిమాండ్లతో హైదరాబాద్ లో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీను ఆధ్వర్యంలో తొర్రూర్ జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జెసి కోశాధికారి గజ్జల టి యు డబ్ల్యూ జెసి కోశాధికారి బిజ్జల వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షుడు అండం కృష్ణ,ఈసీ మెంబర్ గిరికత్తుల శ్రీనివాస్, పల్లె ఏకాంతం, రాము,కృష్ణ,శంకర్, యాదగిరి,రాజు,రామ్మూర్తి,రామకృష్ణ,భాస్కర్, సంతోష్, రామ్మూర్తి, రామకృష్ణ, రవి, వీరాంజనేయులు, నాగరాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త పూర్ణిమ ఉత్సవాలు ప్రారంభం



**మొయినాబాద్, విశాలభారతి:** మండల పరిధిలోని కనకమామిడి దత్తాత్రేయ ఆలయంలో దత్త పూర్ణిమ ఉత్సవాలు మొదటి రోజు బుధవారం ఉపవాసములతో గురుదత్తకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని మామిడి తోరణాలతో, పూలమాలలతో అలంకరించి ఉపవాసం ఉన్న స్వాములు పూజారిచే పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం సమర్పించారు. రెండవ రోజు గురువారం ఉదయం అభిషేక అలంకరణతో ప్రారంభం అవుతుందని ఆలయ నిర్వహకులు, పూజారులు పేర్కొన్నారు. అందరు పాల్గొని సద్గురు వారణాసి రామయ్య మందిరంలో దత్తపూర్ణిమ ఉత్సవాన్ని విజయవంతం చేసి స్వామివారి దర్శనంతో తీర్థప్రసాదం, అన్నదానం స్వీకరించాలని కోరారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన రాజా నాయక్ తండ సర్పంచ్ వార్డు సభ్యులు



**తిరుమలగిరి, విశాలభారతి :** స్థానిక సంస్థల తొలి విడతలో భాగంగా రాజ్ నాయక్ తండావాసులు ఏకగ్రీవంగా సర్పంచ్ మరియు వార్డు నెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వివరాలకు వెళితే సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలో జలాల్పురం ఉమ్మడి గ్రామపంచాయతీలోని కొత్తగా ఏర్పాటు అయిన రాజ నాయక్ తండ గ్రామ ప్రజల కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ భూక్య బిచ్చు ను మరియు వార్డ్ మెంబర్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచి భూక్య బిచ్చు మాట్లాడుతూ తండ అభివృద్ధికై పాటుబడతానని ఎలాంటి మోసాలకు పాల్పడనని ప్రజలకు ఎల్లవేళలా తోడు ఉంటానని అలాగే నాకు సహకరించిన రాజా నాయక్ తండా గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా



**పోలాస్ భరత్ ;** విశాలభారతి, మర్పల్లి: ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తొమ్మిదవ వార్డ్ కు పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోలాస్ భరత్ పేర్కొన్నారు. వార్డులోని ప్రజలకు ఎలాంటి కష్టమొచ్చిన ముందుండి తీరుస్తానని తాగునీరు, మురికి కాలువల శుభ్రత, విద్యుత్ , సమస్యలను తలెత్తకుండా చూస్తానని ప్రజలు తనను ఆశీర్వదించి తొమ్మిదవ వార్డ్ సభ్యునిగా ఎన్నుకోవాలని కోరారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా ఇరుముడి కార్యక్రమం



- గురు స్వామి కృష్ణ, గుగులోత్ ప్రకాష్ నాయక్ ఆధ్వర్యంలో భక్తి పరవశం
- ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఎడ్డెర్లలో అయ్యప్ప ఇరుముడి వేడుక ఘనంగా
- గురు స్వాముల ఆశీస్సులతో స్వాములు శబరిమలై యాత్రకు సిద్ధం
- ధర్మశాస్తా' నామస్మరణతో జ్వలించిన భక్తిప్రకాశం
- ఇరుముడితో శబరిమలై పథంలో అడుగులు – స్వాముల ఆనందోత్సాహం
- 41 రోజుల దీక్ష ఫలదీకరణ అయ్యప్ప శరణం నినాదాలతో గ్రామమే దేవాలయమై మారింది

**మహబూబాబాద్, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్డెర్ల గ్రామంలోని శ్రీ రామాలయ ప్రాంగణంలో బుధవారం జరిగిన అయ్యప్ప స్వామి మహా ఇరుముడి పర్వదినం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల నడుమ సాగింది. తెల్లవారుజామునే దేవస్థాన వేణుగానంతో, స్వాముల నామస్మరణతో గ్రామం అంతా భక్తి తరంగాలతో ఉప్పొంగిపోయింది. శంఖనాదాలు, ఘంటానాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ప్రసిద్ధ అయ్యప్ప భక్త గురుస్వామి సంజీవ నంబూద్రి ప్రత్యేకంగా విచ్చేసి సంప్రదాయానుసారం ఇరుముడి కట్టించారు. అయ్యప్ప మాల ధరించి దీక్షలో ఉన్న స్వాములు శాస్త్రోక్తిగా పూజల్లో పాల్గొన్నారు. గురు స్వామి కృష్ణ, గుగులోత్ ప్రకాష్‌నాయక్ స్వాములు మాట్లాడుతూ

"అయ్యప్ప స్వామి 41 రోజుల దీక్ష అంటే కేవలం శరీర నియమాలు మాత్రమే కాదు... మనస్సు, మనోభావాలను పవిత్రం చేసుకునే ఆధ్యాత్మిక యాత్ర. ధర్మాన్ని కాపాడే ధర్మశాస్తా అయ్యప్ప స్వామి ప్రతి భక్తుని మనోకోరికలను తీర్చే వరప్రదుడు" అని తెలిపారు. ఆయనను హరిహరసుతుడిగా పిలుచుటకు కారణం శివున్ని తండ్రిగా, మహావిష్ణుమూర్తిని మొహిని అవతారంలో తల్లిగా భావించే పవిత్ర జన్మ రహస్యం అని వివరించారు. మహిషిని సంహరించి శబరిమలైలో పరమజ్యోతిర్మయుడిగా వెలసిన అయ్యప్ప గారి భక్తి సంప్రదాయం దక్షిణ భారతదేశ సాంస్కృతిక గొప్పతనానికి ప్రతీక అన్నారు. భక్తులు ఇరుముడిలో నెయ్యితో నింపిన కొబ్బరికాయ, తమలపాకులు, పసుపు, గంధం, విభూది, అటుకులు, బియ్యం, బెల్లం, ఎండు ద్రాక్ష, తేనెతో పాటు పల్లికేట్టు సంప్రదాయం ప్రకారం పన్నీరు, పువ్వులు అలంకరించి దేవునికి సమర్పిస్తారని తెలిపారు. రెండు అర్ధాలుగా ఉండే ఇరుముడిలో ఒకటి పీఠానికి, ఒకటి ఆవరణానికి అర్పించబడుతుందని వివరించారు. ఇదే అయ్యప్ప స్వామి యాత్రకు ప్రధాన సిద్ధత అని చెప్పారు. శబరిమలై యాత్రలో "స్వామియే శరణం అయ్యప్ప" జపమంత్రమే భక్తులను కష్టాలన్నింటినీ దాటి గమ్యానికి చేర్చే శక్తి అని స్వాములు వివరించారు. గ్రామంలోని చిన్నా పెద్దా, తండా తండాగా మహిళలు కూడా స్వాములకు హారతులు పట్టి శోభాయాత్రగా ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం దాతల సహకారంతో మహానందాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన గ్రామ ప్రజలకు పెద్దలకు , అయ్యప్ప మాలధారులు, సేవాదళ సభ్యులను గురుస్వాములు అభినందించారు. గ్రామంలో ఏర్పడిన ఆధ్యాత్మిక వాతావరణం, భక్తుల ఉత్సాహం చూసి అక్కడికి వచ్చిన ప్రతి భక్తుడూ ఆనందభాష్పాలతో అయ్యప్ప నామస్మరణలో తరిచారు. ఇరుముడి కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తసమూహం, మహిళలు, యువతీయువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ మహా పడి పూజా



**కురవి, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్ద తండాలో హనుమాన్ మహా పడి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ వాస్తవ్యుడు శ్రీరామ్ ఈ కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు అరిపాక సతీష్ ఆచార్యులు వేదమంత్రోచ్చారణల మధ్య ఆంజనేయ స్వామికి చూర్మో నైవేద్యాన్ని సమర్పించారు. బెల్లం రొట్టెలతో సమర్పించిన ప్రత్యేక నైవేద్యం భక్తులను ఆనందింపజేసింది. తరువాత భక్తులు అంజనేయ స్వామి 14 మెట్ల పడి వెంట వెలుగులు వేపి, శరణ ఘోషలతో స్వామివారిని కృతజ్ఞతాభావంతో వందించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్వాములందరికీ అనంతరం అల్పాహారం ఏర్పాటు చేసి భక్తులను సేవించారు. అందరూ తృప్తిగా ప్రసాదాన్ని స్వీకరించి, కుటుంబాల ఆరొగ్యం సుఖసంతోషాల కోసం ఆంజనేయ స్వామి దీవెనలు పొందారు. భక్తి, ఆనందం, శ్రద్ధల నిండిన ఈ కార్యక్రమం పెద్ద తండాలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. గ్రామ ప్రజలు ఇలాంటివే మరిన్ని సేవా, భక్తి కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షించారు.

## కోర్ట్ బార్ అసోసియేషన్ మెంబర్షిప్ కొరకు దరఖాస్తు

**న్యాయవాది గట్టు మొగలయ్య ముదిరాజ్**



**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామానికి చెందిన న్యాయవాదిగా నూతనంగా హైకోర్టు బార్ కౌన్సిల్ ఎన్రోల్మెంట్ పత్రం,గుర్తింపు కార్డు పొందిన గట్టు మొగలయ్య ముదిరాజ్ బుధవారం రోజున చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది బాల్యం వెంకటాచలం ని కలిసి బార్ మెంబర్షిప్ కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ యువ న్యాయవాదులు రావడం మంచి పరిణామము,న్యాయవాద వృత్తి గౌరవాన్ని పెంచుతూ వచ్చిన ప్రజలకు న్యాయం జరిగే విధంగా నడుచుకోవాలని తెలిపారు.తదనంతరం గట్టు మొగలయ్య బార్ అసోసియేషన్ అధ్యక్షునికి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## సీత్య తండాలో బిఆర్ఎస్‌కు భారీ ఎదురుదెబ్బ

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో 25 మంది కాంగ్రెస్‌లో చేరిక**



**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం సీత్య తండాలో స్థానిక ఎన్నికల వేళ రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. గ్రామానికి చెందిన 25 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఈరోజు ఆ పార్టీకి రాజీనామా చేసి, అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిక కార్యక్రమం పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారి సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా చేరిన కార్యకర్తలకు ఎమ్మెల్యే గారు కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికారు.కొత్తగా చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, యువత కోసం అవకాశాల కల్పనలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కృషి తమను ఆకట్టుకుందని, అందుకే బిఆర్ఎస్‌ను విడిచి కాంగ్రెస్ వైపు వస్తున్నామని వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, సీత్య తండా నుంచి 25 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరడం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తాం. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకోవడం ఇదే నిదర్శనం అని అన్నారు.

## కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి నామినేషన్



**వాజేడు, విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గొడ్డే సాయిబాబు వరలక్ష్మి దంపతులు బుధవారం పేరూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో నామినేషన్ దాఖల్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరుపున గొడ్డె వరలక్ష్మి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందని ఆమెను పేరూరు గ్రామపంచాయతీ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత నాగారం మాజీ సర్పంచ్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు తల్లడి ఆదినారాయణ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గౌరారం సర్వేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగా రమేష్ గుడివాడ సత్యనారాయణ బొల్లె వెంకన్న పోలూరి వేణు తదితరులు పాల్గొన్నారు. వాజేడు మండలం పేరూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గొడ్డే వరలక్ష్మి నామినేషన్ వేసిన సందర్భంగా రాంపురం గ్రామం నుండి పేరూరు సెంటర్ వరకు 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి బుధవారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గొడ్డే వరలక్ష్మి నామినేషన్ దాఖల్ చేశారు. అదేవిధంగా 9 మంది వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు.

# జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ

**నిజామాబాద్, విశాలభారతి:**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య బుధవారం జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జక్రాన్ పల్లి పోలీస్ సిబ్బందితో సిపి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహణకు అన్ని ముందస్తూ ఏర్పాట్లు చేయాలని,పాత నేరస్తులను గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ ను సిబ్బంది స్వయంగా పరిశీలించి కనీస వసతులు కల్పించేవిధంగా చూడాలని,పోలీస్ స్టేషన్ రికార్డులు, బ్యారక్లు,అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై విపులంగా తనిఖీలు చేసి ప్రతీ కేసుకి ఒక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఏర్పాటు చేసి నాన్యమైన ధర్యాప్తు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రతీ ధరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసి ఫిర్యాదు దారునికి ఒక కాపీ ఇచ్చి సంతకము తీసుకోవాలని. అలానే రిజిస్టర్లో కూడా నమోదు చేయాలని పోలీస్ స్టేషన్ రిసిప్షనిస్టుకు సూచించారు.సైబర్ క్రైమ్ అవగాహణ పాఠశాలలు, కళాశాలలలో సోషల్ మీడియా ద్వారా అవగాహణ నిర్వహించాలని, విలేజ్ పోలీస్ ఆఫీసర్లు ప్రజలతో మమేకమై గ్రామ సమస్యలు తీర్చేవిధంగా పనిచేయాలని, సరిహద్దు ప్రాంతాల్లో పరస్పర సమన్వయం బలపర్చుకోవాలని ఆయన తెలిపారు. ట్రాఫిక్ నియత్రణకు ప్రధాన ప్రదేశాల్లో నిరంతరం నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని యువతలో ఆన్లైన్ బెట్టింగ్,గేమింగ్ పై అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.సిబ్బంది ఎప్పుడు హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండేవిధంగా ఉండాలని,ప్రతీ 6 నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేసుకోవాలని, ద్విచక్రవాహణం నడిపే సమయంలో హెల్మేటు తప్పనిసరిగ్గా ధరించాలని సూచించారు.ఈ సందర్భంగా జక్రాన్ పల్లి ఎస్.ఐజి. మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన పోలీసు ఉన్నతాధికారులు



**దేవరుప్పుల, విశాలభారతి:** పాలకుర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాల్లో మూడో విడతగా జరగనున్న గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ కేంద్రాలను వేస్ట్ జోన్ డిసిపి రాజమహేందర్ నాయక్, వర్ధన్నపేట ఎసిపి అంబటి నరసయ్య, కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ పంచాయితీ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో జరగాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల భద్రతా చర్యలు సౌకర్యాలు, సమగ్రంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్, దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలి




**విశాల భారతి, కొడంగల్:** ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని వికారాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణ కుమారి వైద్యాధికారులకు సూచించారు. బుధవారం దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్ పెషేంట్, లాబరేటరీ, మందుల నిల్వ గదితో పాటు ఔట్ పెషేంట్, ఏఎం సి రిజిస్టర్ లను పరిశీలించారు. అస్పత్రిలో రిపేర్ పనులు చేపట్టి, వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం వివిధ పరీక్షలు, గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు, ప్రసవల వివరాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర యాదవ్ డ్యూప్టి డీ ఎం& హెచ్చుఓ, దౌల్తాబాద్ వైద్యాధికారిణి డా. అమూల్య ప్రియదర్శిని, సూపరవైజర్ రఫీ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


## స్పోర్ట్స్ మెటీరియల్ అందజేసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, విశాలభారతి ;** రాజేంద్ర నగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ సారథి యూత్ క్లబ్ సభ్యులకు స్పోర్ట్స్ మెటీరియల్ (క్రికెట్ కిట్)ను అందజేయడం జరిగింది. అదే విధంగా డివిజన్ లోని పలు బస్తీ లోని యూత్ క్లబ్ యువకులకు క్రికెట్ కిట్స్ ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవన విధానంలో ఆటలు కూడా జీవితంలో భాగంగా ఉండాలని సరద యూత్ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు యూత్ క్లబ్ యువకుల కోరిక మేరకు అందజేయడం జరిగింది అని తెలియజేస్తూ పార్టీలకు అతీతంగా యువకులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని అదేవిధంగా వీలైనంత త్వరలో యూత్ క్లబ్ కి సంబంధించి ప్లేగ్రౌండ్ ప్రహరీ గోడ స్ట్రీట్ లైట్స్ మౌలిక సదుపాయాలు పనులు తొందరలో ప్రారంభమవుతాయని కమిటీ సభ్యులకు తెలియజేయడం జరిగింది కమిటీ మమ్మల్ని గుర్తించి అన్ని విధాలుగా సహకరిస్తున్న కార్పొరేటర్ కి సారథి యూత్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్ శ్రీకాంత్ రెడ్డి తలారి చిన్న బబ్లు సారధి యూత్ క్లబ్ సభ్యులు సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సురికంటి మహేందర్ రెడ్డి ఎన్ను శంకర్ రెడ్డి సంరెడ్డి శశికాంత్ రెడ్డి సంరెడ్డి మహేశ్వర్ రెడ్డి నవారు చెన్న రెడ్డి కొప్పుల నవీన్ గౌడ్ కొప్పుల కిషోర్ గౌడ్ కొప్పుల లక్ష్మన్ గౌడ్ కొప్పుల రోషన్ గౌడ్ కోప్పుల సాకేత్ గౌడ్ అక్కెం సంపత్ యాదవ్ గడ్డం సందీప్ యాదవ్ బుర్రోలు సాయ్ కుమార్ పీ. సతీష్ రెడ్డి తాటిపాముల శివ గౌడ్ ఎన్ను కార్తిక్ రెడ్డి ఎండపల్లి సంతోష్ రెడ్డి పసుల రవీందర్ మరియు పలు యూత్ క్లబ్ సభ్యులు యువకులు పాల్గొనడం జరిగింది.


## శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా నివాళులు

**హయత్ నగర్ డివిజన్ బిఆర్ ఎస్ అధ్యక్షుడు చెన్నగౌని శ్రీధర్ గౌడ్**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** మాలిదశ తోలి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా హయత్ నగర్ డివిజన్ అన్మగల్ బస్తీలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు. సందర్భంగా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావం కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని, వారి ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బస్తీ వాసులతో పాటు బిఆర్ఎస్ నాయకులు కాటేపాక స్కైలాబ్, గంగని నగేష్, బోడ శ్రీరాములు, బోడ శ్యామ్, గంగని ప్రవీణ్, గంగని కిరణ్, జెనిగే వేణు, మధు ముదిరాజ్, రక్షిత్, కాలనీ వాసులు జెనిగే గిరి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన కనకమామిడి



**ఘనంగా అయ్యప్ప మహావడి పూజ**

**మొయినాబాద్, విశాలభారతి:** స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప నామస్మరణతో కనకమామిడి అయ్యప్ప దేవాలయ ప్రాంగణం మారుమోగింది. బుధవారం మండల పరిధిలోని కనకమామిడి అయ్యప్ప గుట్టపై అయ్యప్ప మహాపడి పూజను గురుస్వాములు రఘునందన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వేణు గురుస్వాములు కలిసి అయ్యప్ప మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. 40రోజుల పాటు మాల ధరించి కనకమామిడి నుంచి పాదయాత్రగా 120 మంది కనకమామిడి, సురంగల్, శంషాబాద్, షాబాద్ మండలాలకు చెందిన అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రకు పాదయాత్రగా బయలుదేరారు. తిరిగి వచ్చిన అనంతరం బుధవారం అయ్యప్ప మహాపడి పూజను పెద్ద ఎత్తున నిర్వహించారు. దీంతో అయ్యప్ప దేవాలయ సన్నిధాన ప్రాంగణం అయ్యప్ప స్వాములతో పాటు భక్తులతో కిటకిటలాడింది. అయ్యప్ప స్వామి మహాపడి పూజ విధానాన్ని రఘునందన్ రెడ్డి గురుస్వామితో పాటు సుదర్శన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వేణు గురుస్వాములు కలిసి 18 మెట్లపై కర్పూర హారతి వెలిగించారు. దీంతో అయ్యవ్ప స్వామి పూజ కన్నుల పండుగగా జరిగింది. విచ్చేసిన భక్తులందరికి స్వామి వారి దర్శనం, తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మూడో విడత పంచాయతీ ఎన్నికలు తొలి రోజు 74 నామినేషన్లు

**అబ్దుల్లాపూర్మెట్ మండలం**
**ఎంపీడీవో శ్రీవాణి వెల్లడి**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్మెట్ :** అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలో మూడో విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ మొదటి రోజున మొత్తం 74 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు అని మండలం ఎంపీడీవో శ్రీవాణి తెలిపారు. మండల వ్యాప్తంగా 14 గ్రామపంచాయతీల్లో 134 వార్డులు, 148 పోలింగ్ కేంద్రాలు, 5 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు.

**గ్రామాలవారీగా నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి**

1.అబ్దుల్లాపూర్మెట్ గ్రామపంచాయతీ 14 వార్డులకు 9 మంది వార్డు సభ్యులుగా, 2 సర్పంచ్ అభ్యర్థులుగా - మొత్తం 11 నామినేషన్లు 2.కవాడి పల్లి గ్రామ పంచాయతీ లో10 వార్డులకు 2 వార్డు సభ్యులుగా, 1 సర్పంచ్ అభ్యర్థిగా - మొత్తం 3 నామినేషన్లు 3.బలిజగూడ గ్రామ పంచాయతీలో 8 వార్డులకు వార్డు సభ్యులుగా ఎవ్వరూ నామినేషన్ వేయలేదు, 1 సర్పంచ్ అభ్యర్థి - మొత్తం 1 నామినేషన్ 4. బాటసింగారం గ్రామ పంచాయతీలో 12 వార్డులకు 8 మంది వార్డు సభ్యులుగా, 2 సర్పంచ్ అభ్యర్థులుగా - మొత్తం 10 నామినేషన్లు 5. పిగ్లీపూర్ గ్రామ పంచాయతీ లో 8 వార్డులకు 6 మంది వార్డు సభ్యులుగా, 1 సర్పంచ్ అభ్యర్థిగా - మొత్తం 7 నామినేషన్లు 6.జాఫర్గూడ గ్రామ పంచాయతీ లో 8 వార్డులకు 17 మంది వార్డు సభ్యులుగా, 1 సర్పంచ్ అభ్యర్థిగా - మొత్తం 18 నామినేషన్లు 7.బండరావిరాల గ్రామ పంచాయతీ లో 10 వార్డులకు ఏ నామినేషన్లు లేవు 8.చిన్నరావిరాల గ్రామ పంచాయతీ లో 8 వార్డులకు 8 మంది వార్డు సభ్యులుగా, 1 సర్పంచ్ అభ్యర్థిగా - మొత్తం 9 నామినేషన్లు 9.అనాజ్పూర్ గ్రామ పంచాయతీ లో 12 వార్డులకు ఏ నామినేషన్లు రాలేదు. 10.మజీద్పూర్ గ్రామ పంచాయతీ లో 12 వార్డులకు 2 వార్డు సభ్యులుగా, 2 సర్పంచ్ అభ్యర్థులుగా - మొత్తం 4 నామినేషన్లు 11.గుంతపల్లి గ్రామ పంచాయతీ లో 8 వార్డులకు **ఏ నామినేషన్లు రాలేదు.12.లష్కర్గూడ గ్రామ పంచాయతీ లో 10 వార్డులకు**

6 మంది వార్డు సభ్యులుగా, 1 సర్పంచ్ అభ్యర్థిగా - మొత్తం 7 నామినేషన్లు 13.జాఫర్ గూడ గ్రామ పంచాయతీ లో 8 వార్డులకు 3 వార్డు సభ్యులుగా, 1 సర్పంచ్ అభ్యర్థిగా - మొత్తం 4 నామినేషన్లు 14.గండిచేరువు గ్రామ పంచాయతీ లో 8 వార్డులు ఉండగా అందులో ఎలాంటి నామినేషన్లు రాలేదు అని మొత్తం 134 వార్డు మెంబర్ స్థానాలకు గాను 61 మంది,సర్పంచ్ పదవులకు 13 మంది ,మొత్తం నామినేషన్లు - 74 మంది తమ నామినేషన్లను ఎన్నికల అధికారులకు అందించారు.మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ శాంతియుతంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తయిందని ఎంపీడీవో శ్రీవాణి తెలిపారు.

## లష్కర్ గూడ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఐలయ్య యాదవ్



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** సాధారణ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ మండలం లష్కర్ గూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అల్లే ఐలయ్య యాదవ్ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా అల్లే ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ.. సర్పంచ్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, గ్రామ పెద్దలకు, వివిధ కులసంఘాల నాయకులకు, యువతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలను విజయం సాధించిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను కాంగ్రెస్ అభ్యర్థిగా బలపరిచి, అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అల్లే యాదయ్య యాదవ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ గౌడ్, మెండు సుదర్శన్ రెడ్డి, మెండు శ్రీనివాస్ రెడ్డి, కొండల్ గౌడ్, అల్లే సాయి యాదవ్, అల్లే బిక్షపతి యాదవ్, ఎండి ఆఫీస్, ఉప్పు శ్రీనివాస్, గంగని లక్ష్మణ్, సూర్రి అనిల్ గౌడ్, గుండె శేఖర్తో పాటు గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంతా చారి విగ్రహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి**



**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం గొల్లపల్లి గ్రామంలోని తెలంగాణ ఉద్యమంలో తొలి విద్యార్థి అమరుడు కాసోజు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా గొల్లపల్లి టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల పరుశురాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరై విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు శ్రీ పల్లా సుందర్ రాంరెడ్డి అనంతరం మాట్లాడుతూ, మలి దశ ఉద్యమంలో తెలంగాగాణ పోరాటంలో అమరుడైన శ్రీకాంతా చారి ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం చాలా గర్వ కారణం తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయడానికి. తన శరీరాన్ని ఒక సమిధలా చేసి ఆత్మార్పణం చేసిన కాసోజు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరకాలం నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీకాంతా చారి నాన్నమ్మ కాసోజు గోవిందమ్మ, శ్రీకాంతా చారి బాబాయ్ కాసోజు శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బస్వ మల్లేశం,మాజీ జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ శ్రీ కారుపోతుల బిక్షపతి, కూతాడి నర్సింహా,సుడిగేల హన్మంతు, తీగల సత్యనారాయణ, జక్కి యాదయ్య, జక్కి అంజయ్య, రామగిరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మరో కుట్రకు తెర తీసిన వల్లభనేని అనిల్ కుమార్

**మండిపడ్డ కార్మికులు**

**గండిపేట్, విశాలభారతి :** చిత్రపురి అవినీతి అనకొండ అయిన వల్లభనేని అనిల్ కుమార్ కొత్త తరహా ప్రచారానికి దిగాడని కార్మికులు మండిపడుతున్నారు. ఇది మొదటి నుంచి కూడా అతని నైజమని వివరించారు. నాలుగు రోజుల క్రితం యాక్ట్51 రిపోర్టులో భాగంగా ఆర్థిక అవినీతి రికవరీ చేసేందుకు సెక్షన్ 60 సర్ చర్జ్ రిపోర్ట్ వచ్చిందన్నారు. ఇది గతంలో ఒకసారి వచ్చిందేనని, అయితే ఆరోజు ట్రిబ్యునల్ యాక్ట్ ప్రకారం 50 శాతం అమౌంట్ కట్టి స్టే తెచ్చుకోవాలని, అలా కాకుండా లంచాలతో స్టే తెచ్చుకున్నారన్నారు. ట్రిబ్యునల్ యాక్ట్ సెక్షన్ 11 విషయం ఉద్యమకారులకు తెలిసిన తర్వాత మొత్తం కుమ్మక్కై రీ కండక్ట్ పేరుతో తిరిగి వెనక్కి పంపించారు. ఇప్పుడు వచ్చిన రిపోర్ట్ అదేనని వివరించారు. ఇందులో వల్లభనేని అనిల్ కుమార్ లేనట్టు, అందరూ పాత కమిటీనే ఉన్నట్టు గ్రూప్ లలో, మీడియా వారికి, రాజకీయ నాయకులకు, అధికారులకు మెసేజ్ లు పెడుతున్నాడన్నారు. కాంట్రాక్టర్ వీర నాయుడు ఇచ్చిన డిపోసిషన్ ని తప్పుదోవ పట్టిస్తున్నాడని తెలిపారు. ఈ కుట్రలు అందరూ అర్థం చేసుకోవాలన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయం, పాత కమిటీ మొత్తం ఇతనితో పాటే పోటీ చేయాలి లేదా ఇతనికే మద్దతుగా ఉండాలి నేను లేకపోతే నా భార్య లేదా నా కుటుంబ సభ్యులు ఉంటారన్నారు. వేల రూపాయలు పెట్టి ఓట్లు కొంటాం, లక్షల మద్యం చిత్రపురిలో పారిస్తామని, మళ్ళీ మాదే గెలుపు అంటూ చిత్రపురి సభ్యుల మనసులో ఉన్నదానికి వ్యతిరేకంగా ప్రచారం చేసుకుంటున్నాడన్నారు. గత జనరల్ బాడీ మీటింగ్ లో రూ.170 కోట్ల చిత్రపురికి అప్పు ఉందని వల్లభనేని అనిల్ చెప్పాడని, 60 సెర్చార్జ్ రిపోర్ట్ 45 కోట్లకు 2020 కి ముందు సంగతి ఇస్తే, మరో రూ.125 కోట్ల ఫ్రాడ్ 202025 మధ్య నీ నాయకత్వంలో జరిగినట్టే కదా అనిల్ కుమార్ అని ప్రశ్నించారు.

## బీజేఎంసీలో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సహకారం

**కార్పోరేషన్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి**



**గండిపేట్, విశాలభారతి :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కార్పోరేషన్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. ఒకటవ వార్డు శ్రీ తిరుమల హిల్స్ కాలనీలో రూ.30 లక్షల వ్యయంతో నూతన అండర్ గ్రౌండ్ సెంట్రల్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి కాలనీ అధ్యక్షులు హరీష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్థానికంగా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎంతగానో చొరవ చూపారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉందని వివరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్కు, కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, డీఈ యాదయ్య, ఏఈ రాజ్ కుమార్, వర్క్ ఇన్ స్పెక్టర్ కిరణ్ కుమార్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు హరీష్ గౌడ్, ఉపాధ్యక్షులు సంజీవ్, కాలనీ పెద్దలు రాజ్ కుమార్, గోపాల్, సైదులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం



**గండిపేట్, విశాలభారతి:** సమాజంలో వికలాంగులకు అండగా ఉంటామనే భరోసాను కల్పించాల్సిన కనీస బాధ్యత మనందరిపై ఉందని మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. మంణికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని వికలాంగులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. "వికలాంగులు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారు. వారికి తగిన ప్రోత్సాహం, అవకాశాలు అందిస్తే విద్యారంగంతో పాటు ఇతర రంగాల్లో కూడా మరింత గొప్ప స్థాయిలో రాణిస్తారు" అని తెలిపారు. వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం, సమాజం కలిసి మరింత బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమార్, నాయకులు శ్రవణ్ కుమార్, గంగాధర్, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లుల చెల్లింపు మరింత సులువు

**టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి**

**హనుమకొండ, విశాలభారతి:** విద్యుత్ వినియోగదారులకు అధునాతన సాంకేతికత పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు టిజిఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. బుధవారం హన్మకొండ నక్కలగుట్ట లోని విద్యుత్ బిల్లుల చెల్లింపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆన్ లైన్ పేమెంట్ సిస్టం( కియోస్క్ )ను సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరుణ్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ సేవలను పూర్తిగా డిజిటల్ వైపునకు మళ్లిస్తూ, వినియోగదారులకు మరింత వేగంగా, పారదర్శకంగా, క్యూలలో నిలబడకుండా తమ బిల్లులను చెల్లించుకోగలిగేలా యూనియన్ బ్యాంకు సహకారంతో రూపొందించిన ఆన్లైన్ పేమెంట్ సిస్టమ్ ను పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టామని తెలిపారు. త్వరలో మరిన్ని ఈఆర్వో కేంద్రాల్లో ప్రారంభిస్తామని చెప్పారు . విద్యుత్ బిల్లులు చెల్లించడానికి వచ్చే వినియోగదారులు ఇక్కడ అందుబాటులో ఉంచిన కియోస్క్ ద్వారా తక్కువ సమయంలో విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని అన్నారు. కియోస్క్ లో సంబంధిత విద్యుత్ బిల్లు పైన ఉన్న యూనిక్ సర్వీస్ నంబర్ నమోదు చేస్తే సంబంధిత వివరాలు కనిపిస్తాయని, అందులో పేమెంట్ ఆప్షన్ కు వెళ్ళగానే క్యూఆర్ కోడ్ వస్తుందని, వినియోగదారుని మొబైల్లో యూపిఐ యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి బిల్లు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

# ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలి

- **గుత్పలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్**



**నిజామాబాద్, విశాలభారతి:** ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి సూచించారు. మాక్లూర్ మండలం గుత్ప గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ ఫారంలు, రిజిస్టర్లను పరిశీలించారు. మొదటి రోజు సర్పంచ్, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్ల వివరాలను వెంటవెంటనే రోజు వారీగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ గంగాధర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు అధికారులు రెవెన్యూ సిబ్బంది ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

## హస్తినాపురం డివిజన్ ఐదు కోట్ల 70 లక్షల నిధులు



**ఎల్బీ నగర్, విశాలభారతి:** హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలకు ఐదు కోట్ల 70 లక్షల నిధులు మంజూరు అయినట్టుగా స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు హస్తినాపురం డివిజన్ లో గల వివిధ కాలనీల పనులకు నిధులు మంజురు అయినట్టుగా తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్పొరేటర్ ప్రభుత్వం ఏర్పడిన 24 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో సుమారు 100 కోట్ల నిధులు హస్తినాపురం డివిజన్ కేటాయించినట్టుగా ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఎక్కడైనా డివిజన్ పరిధిలో మౌలిక సదుపాయాలు అవసరం ఉంటే తన దృష్టికి వచ్చిన వెంటనే నిధులు మంజూరయ్యే విధంగా కృషి చేస్తున్నానని తెలుపడం జరిగింది.ఈ నిధులు మంజూరు అయినందుకు స్వయంగా జిహెచ్ఎంసి కమిషనర్ కి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇనాంగూడ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ధనరాజ్ గౌడ్



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇనాంగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరపున ధనరాజ్ గౌడ్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న ధనరాజ్ గౌడ్ మాట్లాడుతూ.. ఇనాంగూడ గ్రామ సమస్యలను సమగ్రంగా గుర్తించి, ప్రజలతో కలిసి వాటి పరిష్కారానికి పనిచేస్తానని తెలిపారు. గ్రామంలోని మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సమస్యల నివారణ, కాలువల నిర్మాణం, శానిటేషన్, విద్యుత్ సదుపాయాల మెరుగుదల వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ కృషి చేస్తానని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధనరాజ్ గౌడ్‌కు గ్రామ ప్రజలు, యువకులు, పెద్దలు విస్తృతంగా మద్దతు తెలుపుతున్నారు. గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు తమ ఓటుతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

**మండల విద్యాధికారి అంజిలయ్య**




**విశాలభారతి, మర్పల్లి:** విద్యార్థులు తోటి దివ్యాంగ విద్యార్థులను అవహేళన చేయకుండా అందరిలాగే వారికి గౌరవించి కలిసిమెలిసి చదువుకోవాలని మండల విద్యాధికారి అంజిలయ్య పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక, పాఠశాలలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవం పురస్కరించుకొని దివ్యాంగుల విద్యార్థుల తల్లిదండ్రుల తో కలసి కేక్ కటింగ్ చేశారు దివ్యంగుల పిల్లలకు వివిధ రకాల ఆటలను ఆడించి బహుమతుల ను అందజేశారు. ప్రత్యేక భోజనాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా ఎంఈఓ అంజలయ్య మాట్లాడుతూ.. బడిలో చదువుతున్న విద్యార్థులందరూ దివ్యాంగుల విద్యార్థులను మనమందరం కలుపుకొని వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. వారిని అవహేళన చేయకుండా ప్రోత్సహించి మానసిక స్థైర్యాన్ని పెంపొందించాల న్నారు . ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఐఈఆర్పీ ఉమాదేవి మరియు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ సమస్యను త్వరగా పరిష్కారం చూపాలి

**సీపీఐ నేత అందోజు రవీంద్ర చారి**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్టు :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని తట్టి అన్నారం ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ గృహాల సమస్యపై సిపిఐ పార్టీ నాయకులు అసోసియేషన్, యూనియన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందోజ్ రవీంద్ర చారి ముత్యాల యాదిరెడ్డి లు పాల్గొన్నారు,స్థానిక ప్రజలకు, లబ్ధిదారులకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించిన సీపీఐ నాయకులు, సమస్యల పరిష్కారానికి అధికారులతో వెంటనే మాట్లాడి చర్యలు తీసుకునేలా భరోసా ఇచ్చారు.డబుల్ బెడ్ రూమ్ కేటాయింపుల్లో ఆలస్యం, నిర్మాణ పనుల నాణ్యత, పత్రాల పరిశీలనలో తలెత్తుతున్న సమస్యలను సమావేశంలో బాధితులు వివరించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం తీసుకురావాడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ తో పాటు స్థానిక అసోసియేషన్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణ్ గురుస్వామి కరకమలములచే ఘనంగా 18వ మహ పడిపూజ మహోత్సవం



**శేరిలింగంపల్లి, విశాలభారతి:** మియాపూర్, ఎం.ఏ నగర్, హనుమాన్ టెంపుల్ వద్ద బచ్చలి శ్రీనివాస్ (టిప్పర్ శ్రీను) ఆధ్వర్యంలో అరుణ్ గురు స్వామి కరకమలములచే బుధవారం శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి 18వ మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ గురు స్వామి మాట్లాడుతూ మండల దీక్ష అనేది ఒక ఆధ్యాత్మిక సాధన అని, దీనిలో భక్తులు 41 రోజులు కఠినమైన నియమ నిష్టలతో పాటించడం ద్వారా మనసును పునీతం చేసుకుంటారని అన్నారు. అయ్యప్ప దీక్ష భక్తితో ఒక ముడి, శ్రద్ధతో మరోముడి వేసేదే ఇరుముడి అని, మాట జారకుండా మాటిమాటికీ అయ్యప్పను తలచుకోవడం, శత్రువులోనూ స్వామిని దర్శించే గొప్ప గుణం, మండల దీక్షతో మనసును పునీతం చేసుకునే క్రతువే ఈ అయ్యప్ప దీక్ష అని అన్నారు. అయ్యప్ప స్వాములు అందరూ విచ్చేసి శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి, శ్రీ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో కబీర్ కౌశల్ గురుస్వామి, ప్రవీణ్ గురుస్వామి, ఆంజనేయులు గురుస్వామి, ప్రకాష్ స్వామి, రాకేష్ స్వామి, ప్రవీణ్ స్వామి, రాజు స్వామి, దత్తు స్వమి, సీనియర్ విలేకరులు శ్రీనివాస్, వినయ్ గౌడ్, బీజేపీ లీడర్ రాజేష్ గౌడ్, బిఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ కిరణ్ యాదవ్, శ్రీధర్ ముదిరాజ్, భజన మండలి గంగపుత్ర నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం




**దేవరుప్పుల, విశాలభారతి:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దేవరుప్పుల మండల విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో జి. కళావతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, సి డబ్ల్యు ఎస్ ఎన్ లేదా చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్ కొరకు ప్రభుత్వం నుండి సదరం క్యాంపులు, ఉపకరణాలు, ఫిజియోథెరపీ, అలవెన్సు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, దాంతోపాటు ఛాలెంజ్ డ్ పిల్లలు, వ్యక్తుల పట్ల సమాజంలో అందరూ సానుకూలంగా, మద్దతుతో, సామాజిక బాధ్యతతో మెలగాలని, ఆదరంగా, స్నేహపూర్వకంగా ప్రవర్తించాలని, అవసరమైన చోట తప్పక చేయూత నందించాలని అన్నారు. చిన్నారి లిఖిత తల్లి శారద మాట్లాడుతూ, మన పిల్లలకు అన్నీ మనమై నడిపించాలని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు జహంగీర్ మాట్లాడుతూ తాను విద్యార్థిగా ఉన్నప్పుడు పదిమందికి పైగా అంధ విద్యార్థులకు స్క్రైబ్ గా వారి పరీక్షలు రాసానని, వారిలో కొందరు ఉద్యోగాలు చేస్తున్నారని చెబుతూ కంటతడి పెట్టారు. ఈ విద్యార్థులకు తన వంతు ప్రేమగా ఇప్పటినుండి ప్రతి సంవత్సరం ఎంఈఆర్సీకి రెండు వేల రూపాయలు ఇస్తానని తెలిపారు. ఉపాధ్యాయురాలు నిహారిక మాట్లాడుతూ మొదటిసారిగా ఇలాంటి కార్యక్రమంలో పాల్గొన్నానని, పాఠశాలల్లో ఈ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తెలిపారు. చిన్నారి రిత్విక తన పాటతో అందరినీ అలరించింది. చిన్నారులు కేక్ కట్ చేసి ఆనందించారు. ఈ సందర్భంగా ముప్పై మంది విద్యార్థులకు బహుమతు లందించడంతో పాటు, ఇరవై మంది తల్లిదండ్రులకు సన్మానాలు చేసారు. భోజన వసతి ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో ఐఇఆర్పి శ్రీలత, స్పెషల్ టీచర్ వెంకటేశ్, ఉపాధ్యాయులు యాదగిరి, సురేష్ బాబు, ఎంఈఆర్సీ సిబ్బంది నర్సింహులు, యాకస్వామి, మంజుల, రాంచందర్మరియు ప్రవీణ్, సుజాత, దేవేంద్ర, సునిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లాను సర్వనాశనం చేయడానికి కాంగ్రెస్ సిద్ధపడింది

- **తుర్కయంజాల్ , ఆదిభట్ల మున్సిపాలిటీలు చార్మినార్ జోన్ లో కలపడం దుర్మార్గం**
- **తుగ్లక్ నిర్ణయాలను తిప్పికొట్టేలా ప్రజా ఉద్యమం**
- **జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లాను సర్వనాశనం చేయడానికి కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. శివారు మున్సిపాలిటీల ను జిహెచ్ఎంసి లో విలీనం చేయరాదని ఒకవైపు జిల్లా ప్రజలు ఉద్యమిస్తుంటే దానికి విరుద్ధంగా ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు వెలువరించడాన్ని ఆయన తప్పుబట్టారు. అదికూడా తుర్కయంజాల్ , ఆదిభట్ల మున్సిపాలిటీలను ఏకంగా చార్మినార్ జోన్ పరిధిలోకి చేర్చడం తలతిక్క చర్య అని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా ఆస్తుల మీద , ఆదాయం మీద కన్నేసిన ప్రభుత్వ పెద్దలు జిల్లా ప్రజల భవిష్యత్తు గురించి ఏమాత్రం ఆలోచించడం లేదని ఆరోపించారు. తుక్కుగూడ మున్సిపాలిటీని ఎల్బీనగర్ జోన్ లో చేర్చి , దానికి సమీపంలో ఉన్న తుర్కయంజాల్ , ఆదిభట్ల మున్సిపాలిటీలను చార్మినార్ లో కలపడం తుగ్లక్ పాలనకు నిదర్శనమని దుయ్యబట్టారు. జిల్లా అస్థిత్వాన్ని దెబ్బతీయడానికి , జిల్లా ప్రజల మీద కక్ష తీర్చుకోవడానికి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే అస్తవ్యస్త నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని లేదంటే తీవ్రంగా ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు.

## దివ్యాంగులను అందరితో సమానంగా చూడాలని..



**విశాలభారతి, కొడంగల్:** పీఎం శ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు దివ్యాంగులకు 'ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ' సందర్భంగా కథలు, గేయాలు, పాటలు, నృత్యం, చిత్రలేఖనం, వక్తృత్వం, ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీల అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి శ్రీ వెంకటస్వామి మాట్లాడుతూ వికలాంగులను ప్రత్యేకంగా చూడకూడదని, అందరితో సమానంగా చూడాలని, ప్రతి విషయంలో సమాన అవకాశాలను కల్పించాలని, వారిలో చాలామంది గొప్ప గొప్ప మేధావులు శాస్త్రవేత్తలు,ఇంజనీర్లు, డాక్టర్లు, టీచర్లు, రాజకీయ నాయకులు, క్రీడాకారులుగా మంచి పేరు పొందారని తెలిపారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో పాఠశాల హెచ్ఎం వెంకటయ్య, ఉపాధ్యాయులు సాయిలు గౌడ్, శానమ్మ, ప్రభాకర్, చంద్రశేఖర్, ఆనంద్, మోహన్ మరియు ఐకెపి బృందం పాల్గొన్నారు.

## నల్ల హార్నికను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్

**అందరు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి**



**కీసర, విశాలభారతి :** ముంబై మహిళా ఐ పి ఎల్ కి సెలక్ట్ అయిన నల్ల కాంతిని బుధవారం కీసరలో శాలువ కప్పి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడీ విజయ్ కుమార్ రెడ్డి దంపతులు.ఈ సంధర్భంగా రామిడీ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అందరూ ఆడపిల్లలను కేవలం చదువుకే పరిమితం చేస్తారు కానీ మా గ్రామానికి చెందిన నల్ల రామ్ రెడ్డి దంపతులు మాత్రం చదువుతో పాటు కూతురుకి క్రికెట్ ఆటలో ఆసక్తిని గ్రహించి ఆమె ఇష్టం మేరకు క్రికెట్ నేర్పించారు.ఈ రోజు ఇండియన్ ముంబై మహిళా ఐ పి ఎల్ కి సెలెక్ట్ కావడం చాలా గొప్ప విషయం అని అన్నారు.ప్రతి ఇంట్లో పిల్లలకు చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి ఉన్న వారికి క్రీడలకు ప్రోత్సహించాలి అని అన్నారు.

## ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో విషాదం

- **గుండెపోటుతో ఎస్ఐ సంజయ్ సావంత్ మృతి**
- **రెస్ట్ రూమ్ కు వెళ్లి కుప్పకూలిన ఎస్ఐ**
- **అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని హాస్పిటల్‌కు తరలింపు**
- **అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ల నిర్ధారణ**



**ఎల్బీనగర్, విశాలభారతి:** ఎల్బీనగర్ పోలీసు స్టేషన్ లో పని చెస్తున్న ఎస్ఐ సంజయ్ సావంత్ (58) ఉదయం ఎస్ఐ మంచం మీద అపస్మారక స్థితిలో ఉన్నాడు. వెంటనే పోలీసులు అతన్ని కామినేని ఆసుపత్రికి తరలించారు, అక్కడ వైద్యులు అతన్ని చనిపోయినట్లు ప్రకటించారు.గుండెపోటు కారణంగా చనిపోయి ఉండవచ్చని డ్యూటీ డాక్టర్ చెప్పారు.అతను 1989 బ్యాచ్ కానిస్టేబుల్ అధికారి. 2011లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందాడు, 2020లో ఏఎస్ఐగా పదోన్నతి పొందాడు మరియు 2023లో ఎస్ఐగా పదోన్నతి పొందాడు. పదోన్నతి పొందిన తర్వాత, అతను పీఎస్ ఎల్బీ నగర్ కు బదిలీ అయ్యాడు మరియు అతను 2 సంవత్సరాలుగా ఎల్‌బీ నగర్ పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్నాడు.

## కాంగ్రెస్ సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించండి

**పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి**



**దారూర్, విశాలభారతి:** గ్రామాల్లో పంచాయతీలకు జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతి ఇవ్వాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, ప్రజలకు సూచన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని, అభివృద్ధి గడప గడప కు తెలియచేసి ఓటర్ల మద్దతు పొందాలని రఘువీర్ రెడ్డి కార్యకర్తలను కోరారు. దారూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అందరూ పార్టీ సర్పంచ్ లు, వార్డు మెంబర్ల గెలుకోసం నిరంతరం కృషి చేసి గెలిపించాలని అవకాశం దక్కని వారు నిరాశ చెందొద్దని భవిష్యత్తులో పార్టీ మంచి అవకాశం కల్పిస్తుందని ఓ ప్రకటన లో తెలిపారు.

## కాలనీ మధ్యలో అక్రమ వైన్‌షాప్..!

**అనుమతులు లేకుండా నిర్మాణం కాలనీ వాసుల ఆందోళన**





**శేరిలింగంపల్లి, విశాలభారతి:** కొండాపూర్ రాజరాజేశ్వరి నగర్‌లో అక్రమంగా సాగుతున్న వైన్‌షాప్ నిర్మాణంపై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కాలనీ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో బగ్గ వైన్స్ వారు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టి జోనింగ్ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నారని రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు ఈ నేపథ్యంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేకు వినతిపత్రం అందజేస్తూ జనసంచారం అధికంగా ఉండే మహిళలు పిల్లలు పెద్దలు ఎప్పుటికప్పుడు తిరిగే ఈ ప్రాంతంలో వైన్‌షాప్ ఏర్పాటు చేయడం పూర్తిగా తప్పు అని పేర్కొన్నారు నిర్మాణం జరుగుతున్న చోట పాఠశాలలు ఇళ్ల సముదాయాలు ఉండటంతో ప్రజల భద్రతకు నేరుగా ముప్పు ఏర్పడుతోందని చెప్పారు భవన నిర్మాణ ప్రమాణాలు భద్రతా నిబంధనలు జోనింగ్ నియమాలు ఏవీ పాటించకుండా పనులు కొనసాగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు బగ్గ వైన్స్‌కు ఈ ప్రాంతంలో వైన్‌షాప్ ఏర్పాటుకు అనుమతులున్నాయా లేదో అధికారులు వెంటనే పరిశీలించాలని కోరారు అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి ఇప్పటివరకు చేసిన నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాలని స్పష్టం చేశారు. అక్రమాలను అడ్డుకోవాల్సిన శాఖలే స్పందించకపోవడంతో కాలనీలో అసంతృప్తి పెరుగుతోంది.

## ఇక ప్రచారం ప్రారంభం

**అశ్వాపురం, విశాలభారతి :** మండలంలో సర్పంచి ఎన్నికల ప్రచారపర్వం బుధవారం సాయంత్రం నుండి ప్రారంభమైంది. సర్పంచులు, వార్డు సభ్యులకు నామినేషన్లు వేసిన కొందరు ఉపసంహరించుకోవడంతో మిగిలిన వారు పోటీలో నిలిచారు. మండలంలో మొత్తం 24 గ్రామ పంచాయతీలు ఉండగా సండ్ర బోడు గ్రామపంచాయతీ సర్పంచ్ తో పాటు08 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 23 పంచాయతీలకు సర్పంచుల బరిలో 65, వార్డు సభ్యులుగా 193 పోటీలో ఉన్నారు. వీరందరూ గెలుపే లక్యంగా ప్రచారాలు కొనసాగిస్తున్నారు.

# నా ఇష్టం వచ్చినట్టే చేస్తా

- సత్తుపల్లి ఓసిలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఆందోళన
- విధుల్లో ఒత్తిడి పెరుగుతోందని ఆరోపణలు



**సత్తుపల్లి, విశాలాభారతి:**

సింగరేణి పరిధిలోని సత్తుపల్లి ఓసీ ప్రాజెక్ట్‌లో గార్డుల సమస్యలు మరింత ఎక్కువవుతున్నాయి. పలు ఫిర్యాదులు, వినతులు ఉన్నప్పటికీ, మార్పు కనిపించకపోవడం గార్డులను నిరాశలో నెట్టేసింది. సత్తుపల్లి ఓసీ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. పలు ఫిర్యాదులు, వినతులు చేసినప్పటికీ ఎటువంటి స్పందన రాకపోవడంతో గార్డుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. విధుల్లో ఒత్తిడి పెరుగుతున్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఓసీ ప్రాజెక్ట్‌లో గార్డులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు రోజురోజుకు పెరుగుతున్నాయని వారు చెబుతున్నారు. ముఖ్యంగా, జూనియర్ ఇన్‌స్పెక్టర్ ప్రవర్తనపై గార్డులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఎన్నాళ్లుగా అమల్లో లేని నియమాలను ఒక్కసారిగా కఠినంగా అమలు చేయడం, తన ఇష్టానుసారంగా ఆదేశాలు జారీ చేయడం వంటి చర్యలు వారికి భారంగా మారుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఇంతకు ముందు కొతగూడెం ఓసీలో కూడా జూనియర్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన వెంకటేశ్వరరావు, అక్కడి గార్డులతోనూ ఇదే తరహా ప్రవర్తన ప్రదర్శించినట్టు సమాచారం. డిప్యుటేషన్‌పై సత్తుపల్లి ఓసీకి వచ్చిన తర్వాత కూడా ఆయన ఇదే ధోరణిని కొనసాగిస్తున్నాడని గార్డులు పేర్కొన్నారు. "తన మాట వినకపోతే విధుల్లోనుండి తొలగిస్తా" అనే బెదిరింపులు చేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాడని వారు వాపోతున్నారు. పై అధికారులు చెప్పిన మాటలను కూడా పట్టించుకోవడం లేదని గార్డులు ఆరోపిస్తున్నారు. రోజుకు కేవలం రూ.675 వేతనంతోనే భారీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నామనే వారు, అదనపు ఒత్తిడి, అనవసర ఆదేశాలు, అసహనకర డిమాండ్లు పని వాతావరణాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయని చెప్పారు. "ఎంత చెప్పినా వినడు... మా ఇబ్బందులు పట్టించుకోడు... చివరికి తనకిష్టమైనట్టే చేస్తాడు" అని వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో ఉన్న గార్డులకు దగ్గరకు వెళ్లి వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్ చేయడం, తనకు అనుకూలంగా మాట్లాడేలా ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు జరిగినట్టు ఇటీవల బయటపడ్డ ఘటనపై కూడా వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి సమస్యలు ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోందని గార్డులు అంటున్నారు. పలుమార్లు వివరించినా, వినతులు సమర్పించినా ఎటువంటి చర్యలు కనిపించకపోవడం నిరాశకు గురిచేస్తోందని వారు తెలిపారు. "మేమూ మనుషులమే... మా కష్టాలు గుర్తించి పరిష్కారం చూపాలి" అని గార్డులు వేదన వ్యక్తం చేస్తున్నారు. సత్తుపల్లి ఓసీ ప్రాజెక్ట్ పరిస్థితిని అధికారులు ప్రత్యక్షంగా పరిశీలిస్తే నిజాలు బయటపడతాయనీ, వెంటనే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఘటనపై సి.&.ఎండి.ఓ బహలరాం నాయక్, కొత్తగూడెం జీ.ఎం షాలోమ్ రాజు, అలాగే కొత్తగా బాధ్యతలు చేపట్టిన జీ.ఎం స్పందించాలని గార్డులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు




**ఖమ్మం, విశాలభారతి:** మెమినాన్ పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన "నను నడిపించే నా రోల్ మోడల్" ఉపన్యాస పోటీ కార్యక్రమం అక్షరాల తోవ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ పోటీలో విద్యార్థులు తమ ఆదర్శ వ్యక్తులపై భావోద్వేగపూర్వకంగా ఉపన్యాసాలు అందించగా, మదర్ థెరిసా, అబ్దుల్ కలాం వంటి నిస్వార్థ సేవకులను, తల్లిదండ్రులు, గురువులు, పోలీసు సిబ్బంది, డాక్టర్లు వంటి రోల్ మోడల్స్ పై విద్యార్థులు ప్రత్యేకాభిమానాన్ని వ్యక్తం చేశారు.ఈ పోటీలో 9వ తరగతి విద్యార్థులు అయోషా సిద్ధిఖీ,.ప్రవళిక,సన మరియు 6వ తరగతి విద్యార్థులువీణ శ్రీ, రియాజ్ విజేతలుగా నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి గారు, తెలుగు ఉపాధ్యాయి సయ్యద్ షఫీ మరియు ఇతర ఉపాధ్యాయ బృంద సభ్యులు విజేతలను అభినందించారు.అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ పేర్కొన్నట్లు, విజేతలకు జనవరిలో జరిగే వార్షికోత్సవ సభలో ప్రత్యేక సన్మానం అందించే సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విలువలశిక్షణను పెంపొందించడంలో కీలకమైనదిగా వివిధ పాఠశాల వర్గాలు అభినందనలు వ్యక్తం చేసాయి.

## వికలాంగుల దినోత్సవంలో తహసిల్దార్ మనిధర్



**అశ్వాపురం, విశాలభారతి:** సంకల్ప బలం ఉంటే అంగవైకల్యాన్నికూడా జయించవచ్చు అని తహసిల్దార్ మనిధర్ అన్నారు. బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం వికాలాంగులైన విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా, సాంస్కృతిక పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి తహసిల్దార్ బహుమతులు ప్రధానం చేశారు. విద్యాభివఈ కార్యక్రమంలో ఎంఈఓ వీరస్వామి హై స్కూల్ హెచ్ఎం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నోడలధికారిగా తహసిల్దార్ మణిధర్



**అశ్వాపురం, విశాలభారతి:** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ ఆఫీసర్ గా అశ్వాపురం తాసిల్దార్ మణిధర్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. డిసెంబర్ 11న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అశ్వాపురం మండలంలో ఎన్నికల నియమావళిని సంబంధిత రాజకీయ పార్టీలు సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్నవారు పాటిస్తున్నారా లేదా అన్న విషయాన్ని పరిశీలిస్తారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల ప్రచారానికి సంబంధించి వాహనాలకు అనుమతులు నోడల్ అధికారి ద్వారానే పొందాల్సి ఉంది. పోటీలో ఉండే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియ కూడా పూర్తి కావడంతో అభ్యర్థులు ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్న దృష్ట్యా నేటి నుండి నోడల్ ఆఫీసర్ ఆయా గ్రామపంచాయతీలో పరిస్థితులను పరిశీలించనున్నారు.

## నన్ను గెలిపించండి.. అభివృద్ధి చేస్తా

- సర్పంచ్ అభ్యర్థి భూక్యా ప్రవీణ్ కుమార్
- ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ వివేక్
- ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు



**బూర్గంపాడు, విశాలభారతి:** సారపాక సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూక్యా ప్రవీణ్ కుమార్ ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ వివేక్. ఈ నేపథ్యంలో గాంధీ నగర్ ప్రాంతం నుండి తాళగుమ్మూరు ప్రాంతంలో ఉన్న ముత్యాలమ్మ తల్లి గుడి వద్దకు భారీ ర్యాలీతో వచ్చి పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం అవినాష్ రెసిడెన్షియల్ హాల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ వివేక్ మాట్లాడుతూ, ఎక్కడి నుండో వచ్చినవారికి సర్పంచ్ పట్టం కట్టడం లో అర్థం లేదని మన మనిషి, స్థానికుడైన భూక్యా ప్రవీణ్ కి మన మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. భూక్యా ప్రవీణ్ అనే వ్యక్తి గెలిపించుకుంటే, సారపాక ప్రాంతం లో ఉన్న డ్రైనేజీ సమస్య, ఈఎస్ఐ హాస్పిటల్, త్రాగునీటి సమస్య, ఇంటి పనులు లాంటి ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు.అనంతరం, సర్పంచ్ అభ్యర్థి భూక్యా ప్రవీణ్ మాట్లాడుతూ, సర్పంచ్ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే సారపాకను అభివృద్ధి చేసి చూపిస్తానని, అలాగే ఐటీసీ నుండి వచ్చే పొల్యూషన్ సారపాక ప్రాంతంలో ఎంతవరకు ఉందో, ఆ సమస్యని పరిష్కర దిశగా అడుగులు వేస్తానని మీడియా ముఖంగా తెలియజేయడం జరిగింది.


## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**మణుగూరు, విశాలభారతి :** దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మణుగూరు ఎంపీడీవో క్యాంపస్ యందు భవిత పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం నాడు నిర్వహించారు. ఎంపీడీఓ టి శ్రీనివాసరావు, ఎంఈఓ జి స్వర్ణ జ్యోతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ దివ్యంగుల పిల్లలు ఈ పిల్లలు అన్ని అన్ని విధాలుగా రాణిస్తారని అన్నారు. దివింగ పిల్లలు తక్కువ కాదు గొప్పగా అవకాశాలు ఉంటుందని సిడబ్ల్యూషన్ పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. మీ పిల్లలను భవిత సెంటర్లకు రోజు తీసుకొని రావాలని మంచి ఉపాధ్యాయులు మీ పిల్లలకు నాణ్యత మైన విద్యను అందించడానికి ఉపాధ్యాయలు సిద్ధంగా ఉన్నారని సూచించారు.ఈ సభకు ఎం ఐ ఎస్ రవీందర్ సిఆర్పిలు ప్రత్యేకమైన ఉపాధ్యాయులు శ్యామ్ నాయక్ కేర్ టేకర్ సుజాత పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాటు బాంబును కొరికి కుక్క మృతి

- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయొద్దు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం, విశాలభారతి:** కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ పై ఉల్లిగడ్డ ఆకారంలోని నాటుబాంబును కొరికి ఒక కుక్క మృతి చెందడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని చెత్త పడేసే ప్రదేశం నుండి ఒక కుక్క తినే పదార్థంలా భావించి అడవి జంతువులను వేటాడటానికి తయారుచేసిన నాటుబాంబును రైల్వే ట్రాక్ మీదకు తీసుకువచ్చి కొరకడంతో అది ప్రేలి కుక్క అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఎస్పీ వివరించారు.నాటు బాంబులను చెత్తలో పడేసిన వ్యక్తుల గురించి పోలీసులు విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ ఘటనలో మరేవిధమైన కోణం లేదని ఎస్పీ నిర్ధారించారు. కావునా ఎవరూ కూడా సోషల్ మీడియాలో ఈ విషయంపై తప్పుడు ప్రచారం చేయొద్దని కోరారు.

## గత పాలకులు సారపాకను దోచుకున్నారు


- సారపాక గ్రామం అభివృద్ధికి నోచుకోకుండా చేసిన పాపం ఎవరిది
- ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి ఒక్కసారి అవకాశం ఇవ్వండి



**బూర్గంపాడు, విశాలభారతి:** బూర్గంపాడు మండలం సారపాక ప్రాంతంలో, సర్పంచులు అభ్యర్థుల మధ్య పోటీ రోజురోజుకీ తారస్థాయికి చేరుతుంది.ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ కూటమి అభ్యర్థి గుగులోతు కిషోర్ నాయక్ తన ప్రచారాన్ని రోజు రోజుకు ముందుకు తీసుకు వెళ్తు, ప్రజల సమస్యలను, ఇబ్బందులను తెలుసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో బుధవారం నాడు సారపాక ప్రాంతం సుందరయ్య నగర్ కాలనీ లో ప్రచారం నిమిత్తం, ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, సారపాక ప్రాంతాన్ని గత పాలకులు అభివృద్ధికి నోచుకోకుండా చేశారని, కేవలం వారి స్వలాభం కోసమే సర్పంచ్ పదవిని ఉపయోగించుకోవడం జరిగిందని దాని వల్ల సారపాక ప్రజలు చాలా నష్టం చవిచుసారని అన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా, మిత్రపక్షాల మద్దతుతో సారపాక సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నన్ను మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే సారపాక ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని మీడియా ముఖంగా తెలియజేయడం జరిగింది.

## గ్రామాల అభివృద్దే ద్యేయంగా కృషి చేస్తాం

- నీతివంతమైన పాలనకు చేయూతనివ్వండి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య



**మణుగూరు, విశాలభారతి :** మండలంలో గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిపిఎం బలపర్చిన అభ్యర్థులను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ,సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్దే ద్యేయంగా పని చేస్తామని అన్నారు.స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని పేర్కొన్నారు. నీతివంతమైన పాలనకు, నీతీ,నిజాయితీ గల సిపిఎం పార్టీ అభ్యర్థులను మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు,మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు,నైనారపు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం పంచాయతీకి చతుర్ముఖ పోటీ



**అశ్వాపురం, విశాలభారతి :** అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీ బరిలో నలుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఒకరు కాంగ్రెస్ పార్టీ నుండి బ్రహ్మయ్య బలపరిచిన అభ్యర్థి బానోత్ సదర్ లాల్ కాగా మరొకరు ఆ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య ఎంపిక చేసిన కలేటి వీరయ్య అదేవిధంగా బి ఆర్ ఎస్ నుండి భూక్య చందూలాల్ తో పాటు సిపిఐ బలపరిచిన తేజవత్ జయమ్మ పోటీలో ఉన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఐ కమాండ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బలపరిచిన వార్డు సభ్యులందరినీ ఉపసంహరించుకునేందుకు భిక్షమయ్య అనుచర వర్గం సిద్ధపడింది. విత్ డ్రా కోసం వార్డు సభ్యులందరినీ నామినేషన్ల ఉపసంహరణ కేంద్రం వద్దకు మూకుమ్మడిగా పిలిపించుకున్నారు. సర్పంచి అభ్యర్థికి కూడా కబురు పెట్టారు. తాము బలపరిచిన వారందరినీ ఉపసంహరించుకొని పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు తుల్లూరి బలపరిచిన అభ్యర్థినే గెలిపించేందుకు పూనుకున్నప్పటికీ వీరయ్య సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని నామినేషన్ ఉపసమరణ గడువు ముగిసేంతవరకు ఆయన ఎవరికీ కనిపించకుండా ఉండడంతో వార్డు సభ్యులు కూడా నామినేషన్లు ఉపసంహరించుకోలేదు. దీంతో ఇప్పుడు అధ్యక్షుడు వేయించిన ప్యానల్ కూడా పోటీలో ఉండటంతో వారికి ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొని ఉంది.

**డైలమాలో పడ్డ బిక్షమయ్య వర్గం**

కలేటి కొట్టిన దెబ్బకు బిక్షమయ్య వర్గం మొత్తం డైలమాల పడినట్లు తెలుస్తోంది. ఓ పక్కన తుళ్లూరు బ్రహ్మయ్యకు దీటుగా పోటీలో ఉంటానంటూ నామినేషన్లు వేయించిన వీరికి అధిష్టానం ఆదేశాలు ఇచ్చినా ఉపసంహరించుకోకపోవడంతో వారు నిలబెట్టిన అభ్యర్థులందరూ పోటీలోనే ఉన్నారు. అయితే వీరిప్పుడు కాంగ్రెస్ అధిష్టానం చూయించిన విధంగా తుళ్లూరు బలపరిచిన సదర్ లాల్ గెలుపు కోసం వారితో కలిసి పనిచేస్తారా...? లేక వారు బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు పోరాడుతారా అన్న అంశం ప్రశ్నార్థకంగా మారింది. అధిష్టానం మాటలు శిరసా వహించి బ్రహ్మన్న చూసిన మార్గంలోనే ప్రయాణించి లాల్ విజయం కోసం కృషి చేస్తేనే బాగుంటుందని రాజకీయ వర్గాలు అంటున్నాయి.

## ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



- కలెక్టర్ రాహుల్ శర్మ
- పాజిటివ్ ఆలోచనతో ముందుకెళ్లాలి
- అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల

**భూపాలపల్లి, విశాలభారతి:**

దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. సదరం సర్టిఫికెట్ల జారీతో పాటు 'భవిత' కేంద్రాల ద్వారా విద్యా నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో దివ్యాంగులు అద్భుత ప్రతిభ కనబరిచారని ప్రశంసిస్తూ, శాఖల ద్వారా అందుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల మాట్లాడుతూ.. దివ్యాంగులు చిత్రకళ, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలుస్తున్నారు. కోర్టుకు వచ్చే దివ్యాంగులకు న్యాయవాదిని ఏర్పాటు చేసి పూర్తి సహాయం అందిస్తామన్నారు. నేను చేయలేను అనే భావనను వదిలి, పాజిటివ్ ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. దివ్యాంగులు డిజేబుల్ కాదని డిపెండబుల్ అని ఎస్పీ సంకీర్త్ అన్నారు. దివ్యాంగులకు ప్రతిబంధకాలు విజయానికి అడ్డంకులు కావని, టాలెంట్ విషయంలో దివ్యాంగులు ఇతరులకంటే ఏమాత్రం తీసిపోరని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి మధుసూదన్, డీఆర్డిఓ బాలకృష్ణ, మెప్మా పీడీ రాజేశ్వరి, హెచ్ఎమ్ఆర్టీ సంస్థ అధ్యక్షురాలు రజిత, ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ అధ్యక్షులు అయిలి మారుతి, పారా ఒలంపిక్స్ జిల్లా అధ్యక్షులు కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో భరోసా కలిగించాలి



- వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్

**వరంగల్ టౌన్, విశాలభారతి:**

పోలీస్ స్టేషన్‌కు వెళ్తే న్యాయం జరుగుతుందనే భరోసా ప్రజల్లో కలిగించాలని అధికారులకు వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ ను కమిషనర్ బుధవారం ప్రారంభించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన సీపీకి అధికారులు పూలమొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలీస్ శాఖకు గౌరవమర్యాదలు తీసుకొచ్చేలా అధికారులు, సిబ్బంది వ్యవహరించాలని.. రౌడీ షీటర్లపై మెతక ధోరణితో వ్యవహరించవద్దన్నారు. ఫిర్యాదులు వచ్చిన తక్షణమే స్పందించాలని, నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని సూచించారు. అనంతరం సీపీ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, ఏఎస్పీ శుభం ప్రకాష్, ఇన్‌స్పెక్టర్ రమేష్‌తో పాటు ఎస్ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు జీపీలు కాంగ్రెస్ కైవసం

**తాడ్వాయి, విశాలభారతి:**

మండలంలోని 18 జీపీలలో మూడు గ్రామపంచాయతీలు మంత్రి సీతక్క సమక్షంలో ఏకగ్రీవం అయ్యాయి. నర్సాపూర్ యాపకళ, అంకంపల్లి ఇరుప వెంకటేశ్వర్లు, పంబాపూర్ ముక్తి శ్రీను ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఏకగ్రీవమైన అభ్యర్థులను మంత్రి సీతక్క శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, తాడ్వాయి మండల కమిటీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ తో పాటు నాయకులు అరెం లచ్చు పటేల్, పాక సాంబయ్య, పులి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# అతనితో సినిమా చేయడం గొప్ప విషయం

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుసబెట్టి సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నాడు. దర్శకుడు హను రాఘవపూడి కాంబినేషన్‌లో వేగంగా తెరకెక్కుతున్న 'ఫౌజీ' సినిమాలో ప్రభాస్ ఓ సైనికుడి పాత్రలో నటిస్తున్నాడు. ఇక ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే, ఈ సినిమాలో శాండల్‌వుడ్ బ్యూటీ చైత్ర జె ఆచార్ ఓ కీలక పాత్రలో నటిస్తోంది.

ఈ సినిమా షూటింగ్ మొదటి నుండి చాలా ఆసక్తికరంగా సాగుతోందని చైత్ర చెప్పకొచ్చింది. ఫౌజీ వంటి భారీ సినిమాలో భాగమవడం తనకు చాలా పెద్ద విషయమని ఆమె చెప్పింది. "ప్రభాస్‌తో పని చేయడం గొప్ప లెర్నింగ్. ఇంత పెద్ద ప్రొడక్షన్ ఎలా పనిచేస్తుంది, సెట్ రిథమ్, క్రాఫ్ట్, డిటైల్స్.. ఇలా అన్నింటినీ నేర్చుకునే అవకాశం దక్కింది. నా పాత్ర కథలో కీలకమైనది. రోల్ చిన్నదా పెద్దదా అనే విషయం ముఖ్యం కాదు, సినిమా ప్రొడక్షన్ ముఖ్యం. ఆ విషయంలో ఫౌజీ నెక్స్ట్ లెవెల్‌లో ఉంది" అని చైత్ర చెప్పకొచ్చింది.

ఇక ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. "నా పాత్రకు సంబంధించిన కొన్ని షాట్స్ ఆయన ముందే చూశారట. నేను ఆయనను పరిచయం చేసుకునే సరికి, నా వర్క్ చూశానని చెప్పారు. నేను ఆయన నటించిన 'మిర్చి'కి పెద్ద ఫ్యాన్‌ని.. కనీసం 25 సార్లు చూశానని చెప్పాను" అంటూ ప్రభాస్ పేరుకే ఉప్పొంగిపోతుంది ఈ బ్యూటీ. ఇక ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, జయప్రద, అనుపమ్ ఖేర్ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.